TIMES OF VARTHA (30-12-23)F_times of varha main (13-2).qxd 12/30/2023 7:00 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శనివారం, 30 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 176 | పేజీలు 10 | వెల : 6/-

విచారణకు ముందే మంత్రుల తీర్పులు

కాళేశ్వరంపై మంత్రుల వ్యాఖ్యలకు కడియం కౌంటర్

హైదరాబాద్,డిసెంబర్29 : కాళేశ్వరంపై జ్యూడిషియల్ ఎంక్వైరీ కచ్చితంగా చేయాలని బిఆర్ఎస్ కోరుకుంటోందని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అయితే విచారణ జరగక ముందే మంత్రులు తీర్పులు చెబుతున్నారని వ్యంగ్యస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ మంత్రుల వ్యాఖ్యలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కౌంటర్ ఇచ్చారు. అన్ని అనుమతులు తీసుకున్నాకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినట్లు తెలిపారు. అంచనాలు పెంచి కట్టారని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారని.. పవర్ జనరేట్ ప్రాజెక్టులు, సబ్ స్టేషన్‌లు, లిఫ్ట్‌లు ఏర్పాటు చేయడం వల్లే అంచనా పెరిగిందని పేర్కొన్నారు. మేడిగడ్డ వద్ద, 19, 20, 21 పిల్లర్లు కుంగడం దురదృష్టకరమని.. ఈ ప్రాజెక్టుపై పూర్తిస్థాయి విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ కూడా కోరుకుంటోందని తెలిపారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి చాలా విషయాల్లో అవగాహన ఉందని భావించానని..కానీ ఆయనే పూర్తిగా తెలుసుకోకుండా తీర్పునిస్తున్నారని మండిపడ్డారు. గతంలో తాను డిప్యూటీ సీఎంగా ఉన్నప్పుడు సీఎం హోదాలో కేసీఆర్‌తో కలిసి ప్రధాని వద్దకు వెళ్లి కాళేశ్వరానికి జాతీయ హోదా ఇవ్వాలని అడిగిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీకి అడుగడుగునా విషం నింపుకుంది కాబట్టే హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయా హోదా తీసుకురావాలని, ఇందుకు తాము కూడా మద్దతిస్తామని తెలిపారు. కాళేశ్వరం సందర్శన కోసం వెళ్లిన మంత్రులు.. అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారని అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేక ఆర్థిక వనరులు సమకూర్చుకోలేక జనాన్ని మోసం చేయటానికి కొత్త డ్రామాలకు తెర లేపారని విమర్శించారు. శ్వేత పత్రాలు అంటూ కొంత కాలయాపన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ప్రాజెక్టులో అవినీతి అంటూ కాలం గడుపుతుందని మండిపడ్డారు. రూ. 93 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా జరిగిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ్మిడిహట్టి దగ్గర కట్టింది కూడా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మాత్రమేనని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో పవన్‌కు అడ్రస్ ఉండదు 7లో..

మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం బాధాకరం

- కాళేశ్వరం కంటే ప్రాణహిత-చేవెళ్ల ఉత్తమం
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు నీరందించేలా డిజైన్
- మేడిగడ్డ కుంగినప్పటి నుంచి కేసీఆర్ స్పందించలేదు
- ప్రాజెక్టుపై న్యాయ విచారణ చేపడతాం
- నీటిపారుదుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మేడిగడ్డ బ్యారేజ్ ను సందర్శించిన మంత్రులు

హైదరాబాద్,డిసెంబర్ 29 : కాళేశ్వరం కంటే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ఉత్తమమైనది అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనకు తెలంగాణ మంత్రులు వెళ్లారు. ఈ సందర్భంగా నీటిపారుదుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు నీరందించేలా డిజైన్ చేశామని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు , పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోటమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. మేడిగడ్డ కుంగినప్పటి నుంచి కేసీఆర్ స్పందించలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం బాధాకరమని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణ చేపడతామని అసెంబ్లీలో ప్రకటించిన సంగతిని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు వ్యయాన్ని 80 వేల కోట్ల నుంచి లక్షా యాభై వేల కోట్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచిందని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఉన్నా అధికార పక్షంలో ఉన్నా కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ ఒకే విధానంతో ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గతంలో రూ.38 వేల కోట్ల వ్యయంతో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించి 16.40 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి నిర్ణయించామన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.80 వేల కోట్లు వ్యయంతో 18 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి నిర్ణయించిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంజినీర్ల సలహాలు కేసీఆర్ తీసుకున్నారా? అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంజినీర్లుగా సలహాలు ఇవ్వాలి.. వినకపోతే సెలవు పెట్టి పోవాలని స్పష్టం చేశారు. కొండపోచమ్మ ప్రాజెక్టు ఎప్పుడూ నిండుగా ఉంటుందన్నారు. ఫామ్‌హౌస్‌కు తప్ప ఇతర పొలాలకు నీరు పోదన్నారు.ఇంత ఖర్చు చేసినా ఎంత ఆయకట్టుకు నీరు వెళ్తోందని కోమటిరెడ్డి నిలదీశారు. కాళేశ్వరం కోసం ఎంత విద్యుత్ వాడారు? అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గత ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేకపోయిందన్నారు. రైతులకు స్పష్టమైన సందేశం పంపాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాళేశ్వరం ద్వారా ఎన్ని టీఎంసీల నీరు ఎత్తిపోశారు? అని మంత్రి శ్రీధర్‌బాబు నిలదీశారు. తిరిగి గోదావరిలోకి ఎంత నీటిని వదిలారు? అని ప్రశ్నించారు. ఆదాయం ఎక్కువ చూపారు, రూపాయికి 52 పైసలు మాత్రమే ప్రయోజనం కలిగేలా ఉందన్నారు. కాళేశ్వరం కింద ఎకరాకు నీరు ఇచ్చేందుకు అయ్యే ఖర్చు రూ.46 వేలు అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ 90 శాతం ఎత్తిపోతలకే పోతోందన్నారు. మల్లన్న సాగర్ కోసం భూకంప అధ్యయనం చేశారా? అని మంత్రి శ్రీధర్‌బాబు అడిగారు. బాహుబలి పంపుల నాణ్యత, ధరల గురించి పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు. నిర్మాణంలో చూపిన అత్యుత్సాహం..

బొగ్గు బ్లాకుల వేలంపై ఏం చేశారు?

బయ్యారం స్టీల్‌ప్లాంట్ ఏమైంది

నైనీబ్లాక్ ఉత్పత్తి ఆలస్యం ఎందుకు? : మంత్రి 'భట్టి'

ప్రశ్నలకు సింగరేణి అధికారులు ఉక్కిరిబిక్కిరి

సింగరేణి వ్యవహారాలపై ప్రజల్లో అనేక అనుమానాలు

సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను నిలుపుదల చేయడానికి ఏం చర్యలు తీసుకున్నారు? రాష్ట్ర విభజన చట్టంలోని బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాల్ని గుర్తించారా? సింగరేణికి కేటాయించిన ఒడిస్సా నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తిని ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? అంటూ వరుస ప్రశ్నలతో ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి అధికారులను ఉక్కిరి బిక్కిరి చేశారు. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా, సూటిగా చెప్పాలనీ, తప్పించుకునే పద్ధతి వద్దని హితవు పలికారు. సింగరేణి వ్యవహారాలపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయనీ, వాటన్నింటినీ నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని స్పష్టం చేశారు. శుక్రవారంనాడాయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి కాలరీస్‌లోని అన్ని విభాగాల ఉన్నతాధికారులతో పూర్తిస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌పై పలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత రాకుండా బొగ్గు ఉత్పత్తి చేయాలనీ, కార్మికుల రక్షణ, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా ఒడిశా నైని బొగ్గు బ్లాక్‌లో ఉత్పత్తి ప్రారంభించాలని చెప్పారు. వచ్చే వేసవి నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందనీ, రాష్ట్రంలోని అన్ని థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాల్లో బొగ్గు బఫర్ స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సింగరేణి ఉపరితల భూగర్భగనులు, నూతన ప్రాజెక్టులు, సింగరేణి థర్మల్ ప్రాజెక్టు, సోలార్ ప్రాజెక్టులు, మిషనరీ వినియోగం, బొగ్గు మార్కెటింగ్, రవాణా సహా అన్ని అంశాలను అడిగి తెలుసుకున్నారు. సంస్థ ఆర్థిక స్థితిగతులు, ఉద్యోగ కల్పన, కార్మిక సంక్షేమం, సీఎస్ఆర్ నిధుల కేటాయింపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన ప్రగతి గురించి అధికారులు ఆయనకు వివరించారు.తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం వేలం పెట్టిన బొగ్గు బ్లాకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దాన్ని నివారించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. కేంద్ర నిర్ణయాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయనీ, వాటినీ పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. సింగరేణి విస్తరణలో భాగంగా బొగ్గు మైనింగ్‌తో పాటు ఇతర ఖనిజాన్వేషణకు రూపొందించిన ప్రణాళికలు ఏమున్నాయని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు పురోగతిని సమీక్షించారు. ఈ విషయంలో సింగరేణి ఏం చేసిందని అడిగారు. అనేక ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానాలు చెప్పలేకపోవడంతో మంత్రి కొంత అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. గత ప్రభుత్వ నిర్ణయాలు, సాధించిన అభివృద్ధి, దాపురించిన నష్టాలనూ అడిగారు. కారుణ్య నియామకాల కోసం జరుగుతున్న మెడికల్ బోర్డు ప్రక్రియను మరింత సులభతరం ఎందుకు చేయకూడదని ప్రశ్నించారు. దీనిపై అధ్యయనం చేసి, రిపోర్టు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సింగరేణి సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్, డైరెక్టర్లు ఎన్ బలరామ్ (పర్సనల్, ఫైనాన్స్), డీ సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎన్‌వీకే శ్రీనివాస్ (ఆపరేషన్స్), జీ వెంకటేశ్వర్‌రెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) జీ ఆల్విన్, జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎమ్ సురేష్‌తో పాటు వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

టీఎస్ఆర్టీసీకి 1,050 కొత్త బస్సులు

రూ.400 కోట్ల వ్యయంతో కొనుగోలుకు సన్నద్ధం

హైదరాబాద్,డిసెంబర్ 29 : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అడుగులు వేస్తోంది. అందులో భాగంగా కొత్త బస్సులు కొనుగోలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రూ.400 కోట్ల వ్యయంతో 1,050 అధునాతనమైన కొత్త డీజిల్ బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయిం తీసుకున్నట్లు చెప్పారు. కొత్తగా 512 పల్లెవెలుగు, 400 ఎక్స్‌ప్రెస్, 92 లహరీ స్లీపర్ కమ్ సీటర్, 56 రాజధాని ఏసీ బస్సులను సంస్థ కొనుగోలు చేయనున్నట్లు సజ్జనార్ పేర్కొన్నారు. అలాగే జీహెచ్ఎంసీ పరిధిలో 540, తెలంగాణలోని ఇతర ప్రాంతాలలో 500 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు. 2024 మార్చి నాటికి విడతల వారిగా అందుబాటులోకి తీసుకొస్తామని సంస్థ ఎండీ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోన్న మహాలక్ష్మి పథకం వలన బస్సుల్లో రద్దీ పెరిగిందని.. అందుకోసం కొత్త బస్సులను కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. "అత్యాధునిక హంగులతో కూడిన 80 కొత్త బస్సులు శనివారం నుంచి వాడకంలోకి వస్తాయి. వాటిలో 30 రాజధాని ఏసీ, 30 ఎక్స్‌ప్రెస్, 20 లహరీ స్లీపర్ కమ్ సీటర్(నాన్ ఏసీ) బస్సులు ఉన్నాయి. ఈ కొత్త బస్సులను హైదరాబాద్.. ఎన్టీఆర్ మార్గ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తాం. తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై కొత్త బస్సులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభిస్తారు" అని సజ్జనార్ తెలిపారు.

వేగంగా వ్యాపిస్తున్న కొత్త కోవిడ్ వేరియంట్

కేరళలో జేఎన్1 తీవ్ర వ్యాప్తి

న్యూఢిల్లీ,డిసెంబర్ 29 : మరోమారు కరోనా మహమ్మారి ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పుడిప్పుడే వైరస్ భయం నుండి బయటపడిన ప్రపంచం కోలుకుంటుంది..ఈ క్రమంలోనే కోవిడ్ కొత్త రూపంలో కోవిడ్ కోరలు చాస్తుంది. కోవిడ్- 19 వైరస్ ఓమిక్రాన్ వేరియంట్‌కు చెందిన జేఎన్1 విస్తృతంగా వ్యాపిస్తోంది. జేఎన్1 అనేది శరీరంలో ఉన్న రోగనిరోధక శక్తిని సులభంగా అధిగమించి మనుషుల్లోకి ప్రవేశించగల, ఎఫెక్టీవ్ వైవిధ్యంగా చెబుతున్నారు నిపుణులు. అంటే ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి అతి తక్కువ సమయంలోనే చేరుతుంది. ఇప్పుడు కేరళలోనూ జేఎన్1 తీవ్ర పరిస్థితి నెలకొంది. వరుస సెలవులు, వేడుకల సమయం కాబట్టి జేఎన్1 కోవిడ్ కేసులు పెరిగే అవకాశం ఉందని అందరూ ఆందోళన చెందుతున్నారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో కోవిడ్ కేసుల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. కేరళలో పరిస్థితి కాస్త విపరీతంగా ఉందని చెప్పొచ్చు. ఇదిలా ఉండగానే.. కొత్త కోవిడ్ వైరస్ వేరియంట్ జేఎన్1 కూడా న్యుమోనియాకు దారితీస్తుందనే నిర్ధారణ ఆందోళనను రెట్టింపు చేస్తోంది. దీంతో కోవిడ్ కారణంగానే కాకుండా న్యుమోనియా కారణంగా కూడా ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా మారవచ్చు. జేఎన్1 ఊపిరితిత్తులకు పెద్ద సవాలుగా మారనుందని తెలుసుకున్న నిపుణులు 1 వల్ల కలిగే అతిపెద్ద సమస్య న్యుమోనియా అని గమనించారు. చాలా మందికి వచ్చిన న్యుమోనియా చాలా తీవ్రంగా ఉందని,

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 30-12-2023

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి ఎం. రఘునందన్ రావు

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి ఎం. రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమ పర్యవేక్షణ నోడల్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలిసి కూసుమంచి మండలం గైగోళ్లపల్లి, ఖమ్మం నగరం 7వ డివిజన్ లోని మహిళా ప్రాంగణం, టేకులపల్లి డబుల్ బెడ్‌రూం సముదాయంల ఏర్పాటు చేసిన గ్రామ సభలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి, ప్రజలకు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు పరచడానికి అర్హుల్కైన ప్రజల నుండి దరఖాస్తులు సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 28 నుండి జనవరి 6 వ తేదీ వరకు ప్రజాపాలన సభల్లో దరఖాస్తులు సరమర్పించాలని, దరఖాస్తుల సమర్పణకు ఎలాంటి దృవపత్రాలు అవసరం లేదని, కేవలం మీవద్ద ఉన్న ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులు మాత్రమే దరఖాస్తు ఫారంతో జతపర్చాలన్నారు. రేషన్ కార్డు లేని వారు తమ ఇంటి యజమాని పేరున ఉన్న రేషన్ కార్డు నెంబర్‌తో నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ ప్రతిష్టాత్మక 6 గ్యారెంటీల పథకాల లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. ఒక కుటుంబానికి ఒకే దరఖాస్తు ఫారం సరిపోతుందని, పథకాల వివరాలు సూచించన మేరకు, కుటుంబ సభ్యుల్లో ఎవరికి ఏ పథకం వర్తిస్తుందో, ఆ మేరకు వివరాలు పూరించాలన్నారు. సభల్లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ సిబ్బంది, దరఖాస్తుదారులకు దరఖాస్తు పూరించేందుకు తగు సలహాలు, సూచనలు చేస్తారన్నారు. ప్రజాపాలన సభ రోజున వీలుకాక దరఖాస్తు సమర్పించని వారు, జనవరి 6 లోపు వార్డు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో తమ దరఖాస్తులు సమర్పించవచ్చని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని తెలిపారు. అధికారులు కార్యక్రమ ప్రత్యేకత గుర్తించి, చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని, సమర్పించిన దరఖాస్తుల్లో, ఒక్క దరఖాస్తు గల్లంతు అవకుండా పకడ్బందీగా భద్రపరచి, డాటా నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 62 టీములు ఏర్పాటు చేసినట్లు, ఒక్కో టీముల 10 మందికి తగ్గకుండా అధికారులను నియమించి, తహసీల్దార్, ఎంపిడివో, మునిసిపల్ కమీషనర్లు టీమ్ లీడర్లుగా దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, దరఖాస్తుల పూరణలో ప్రజలకు తోడ్పాటు

అందిస్తున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తులు పూర్తి ఉచితంగా, ముందస్తుగానే ఇంటింటికి అందజేసినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుఫారం తో పాటు, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులు జతచేయాలని అన్నారు. ఉమ్మడి కుటుంబ రేషన్ కార్డు ఉంటే, అన్ని దరఖాస్తుల్లో ఆ రేషన్ కార్డు నెంబర్ పొందుపర్చాలని ఆయన తెలిపారు. రైతు భరోసా పథకం గురించి, పట్టాదారు పాస్ బుక్,సర్వే నెంబర్,విస్తీర్ణం తదితర వివరాలు పొందుపర్చాలన్నారు. సమర్పించిన దరఖాస్తు రశీదు తీసుకొని భద్రపర్చుకోవాలని ఆయన అన్నారు. అధికారులు స్వీకరించిన దరఖాస్తులను రిజిస్టర్లతో పాటు టీమ్ లీడర్ కి అప్పగించాలని, టీమ్ లీడర్ స్వయంగా ఎంపిడివో కార్యాలయానికి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, సహాయ శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విద్యాచందన, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి శ్రీలత, మహిళా ప్రాంగణం అధికారిణి వి. విజేత, గైగోళ్లపల్లి గ్రామ సర్పంచ్ శ్యామసుందర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఆరు గ్యారంటీల అమలుకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని ఒకటవ డివిజన్ టీఎన్జీవోస్ కాలనీ, రాపర్తినగర్ నగర్ లోని ఎస్సి స్టడీ సర్కిల్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలన్నారు. ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు పని దినములలో ప్రతి రోజు ఉదయం 8 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2 గం॥ల నుండి సాయంత్రం 6 గం॥ల వరకు ప్రజాపాలన సభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో డిఇ రామారావు, నగరపాలక సంస్థ ఏఇ సతీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీకి పోస్ట్ కార్డులు పంపిణీ

టైమ్స్ అఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బీసీల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల సీసీ కార్నర్ లోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద ప్రధాని మోడీకి పోస్ట్ కార్డులు పంపించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోడీకి పోస్ట్ కార్డులు పంపించడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతపై బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. బీసీల్లో రోస్టర్ విధానం అమలు చేసి ఎస్సీ, ఎస్టీ లాగే బ్యాక్ లాగ్ పోస్టులు బీసీ వర్గాలకు వర్తింప చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు పదోన్నతులో రిజర్వేషన్ కల్పించాలని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు జరిపించాలని, జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలని, న్యాయ వ్యవస్థలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక పట్టణ అధ్యక్షులు బోడంకి మహేష్, నాయకులు రాసమల్ల కుమార్, చంద్రగిరి చంద్రమౌళి, వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

అర్హులైన వారికి ఆరు గ్యారంటీల ద్వారా లబ్ది చేకూరుస్తూ, ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని కేశాపుర్, ధర్మారం(బి) గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాలను కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంచిన అప్లికేషన్లు, వారి వద్ద నుండి స్వీకరిస్తున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అభయ హస్తం క్రింద అర్హులైన లబ్ధిదారుల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించాలని, దరఖాస్తులను పూరించే విషయంలో ప్రజలకు సహకారం అందించాలని సూచించారు. షామియానా, మంచినీటి సౌకర్యం కల్పించడం, దరఖాస్తులు నింపడానికి ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లు, దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా పాలన సభలలో దరఖాస్తులు సమర్పించేందుకు వస్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ చిన్న ఫిర్యాదుకు సైతం ఆస్కారం ఇవ్వకుండా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని హితవు పలికారు. సభకు హాజరయ్యే వారి సంఖ్య ఎక్కువగా ఉన్న పక్షంలో అందుకు అనుగుణంగా కౌంటర్ల సంఖ్యను పెంచాలని, సరిపడా దరఖాస్తులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎవరు కూడా మీ సేవ సెంటర్ లు, జిరాక్స్ సెంటర్ల నుండి డబ్బులను వెచ్చించి దరఖాస్తులు కొనుగోలు చేయకూడదని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మెప్మా ఆర్.పీల ద్వారా ప్రతి నివాస ప్రాంతంలో దరఖాస్తులను పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజాపాలన సభలలోనూ వీటిని ఉచితంగా అందించడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని పథకాలకు కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు ఇస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. గ్రామ సభల వద్ద హెల్ప్ డెస్క్ లు అవసరం మేర పెంచాలని, ఒకవేళ ఏదేని కారణాల వల్ల గ్రామ సభ రోజు దరఖాస్తు చేయని వారు జనవరి 6 లోగా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తును అందజేయవచ్చని, దరఖాస్తులు సమర్పించిన వారికి తప్పక రసీదు ఇవ్వాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట మెప్మా పీ.డీ రాజేందర్ తదితరులు ఉన్నారు.

జడ్పీ హైస్కూల్లో పూర్తైనా డిజిటల్ తరగతులు

విద్యార్థులకు సర్టిఫికెట్ ల ప్రదానం...

టైమ్స్ అఫ్ వార్త - ఎడపల్లి

డిజిటల్ ఈక్విటీ సంస్థ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో 10వారాలపాటు డిజిటల్ క్లాసెస్ పై 9వ తరగతి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఈశిక్షణలో సక్సెస్ అయిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేసారు. ఈసందర్భంగా ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులకు కంప్యూటర్ వినియోగంతో పాటు ఇంటర్నెట్ వినియోగం గురించి, వీటి ఆవశ్యకత గురించి వివరించారు. నేటి యుగంలో ప్రతి కార్యాలయములో,బ్యాంకులు, రైల్వే స్టేషన్,బస్ స్టేషన్ ఇంటర్నెట్ వినియోగం జరుగు తుందని తెలిపారు. అలాగే ఈఅంశాలను నేర్చుకోవడం వల్ల భవిష్యత్తులో మనకు చాలా ఉపయోగ పడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయులు నరహరి, శ్రీనివాస్,విజయ్ కుమార్, ఇన్స్ట్రక్టర్

రీతూజ,మౌనిక,నిహారిక ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని పలు గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎంపీపీ పూర్ణయ్య

టైమ్స్ అఫ్ వార్త చింతకాని

తెలంగాణ ముఖ్యమంత్రి యనమల రేవంత్ ఆదేశాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా బొప్పారం, గాంధీనగర్,రైల్వే కాలనీ గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ ప్రజాపాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు ఫారాలు అందించ వలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ కోపూరి పూర్ణయ్య,ఎమ్మార్వో రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగర్జున, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, వంగూరి రమేష్, అబ్దుల్ నబి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు హెల్త్ వెల్నెస్ సెంటర్ కి జాతీయ నాణ్యత ప్రమాణాల అధికారులు సందర్శన.

టైమ్స్ అఫ్ వార్త చింతకాని

మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ పర్యవేక్షణలో మండల పరిధిలోని ప్రొద్దుటూరు కి జాతీయ నాణ్యత ప్రమాణాలు అధికారులు డాక్టర్ సుమన్, దేవ్ చక్రభూతి ,డాక్టర్ సనా అమర్రిన్ శుక్రవారం రోజున ప్రొద్దుటూరు హెల్త్ వెల్నెస్ సెంటర్ ని సందర్శించినారు. ఈ హెల్త్ వెల్నెస్ సెంటర్లో ఈ విధమైన సేవలు అనగా ఏన్సీ చైల్డ్ హెల్త్ ఫ్యామిలీ ప్లానింగ్ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కమ్యూనికేబుల్ డిసీజెస్ మరియు అత్యవసరమైన పాముకాటు, తేలుకాటు, కుక్క కాటు మందులు ప్రొద్దుటూరు మరియు నాగిలిగొండ ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్, పల్లె దవఖాన డాక్టర్ సోయల్, హెల్త్ సూపర్వైజర్ వేమిశెట్టి కృష్ణారావు, లైఫ్ హెల్త్ ప్రొవైడర్ గ్రీష్మ ,నవ్య స్టాఫ్ నర్స్ సౌజన్య, ఆరోగ్య కార్యకర్తలు ఆడ నాగమణి, రత్నకుమారి, లక్ష్మి రమ ,ల్యాబ్ టెక్నీషియన్ సైదులు, ఫార్మసిస్ట్ వెంకట్ శ్రీనివాస్ ,సునీల్, ఉదయ్ కుమార్, ఆశాలు అరుణ ,కస్తూరి, దేవమని, సునీత ,బయో ఇంజనీర్ ఇస్లావత్ రెడ్డి ఈ కార్యక్రమంలో మొదలైన వారు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

దేశవ్యాప్తంగా సైకిల్ యాత్ర ద్వారా అవగాహన కల్పిస్తున్న రాబిన్ సింగ్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉత్తరప్రదేశ్ లోని ఇటావాకు చెందిన సామాజిక కార్యకర్త రాబిన్ సింగ్ పిలుపునిచ్చారు. నానాటికీ కలుషితమవుతున్న పర్యావరణం ను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను చాటుతూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాబిన్ సింగ్ దేశ వ్యాప్తంగా సుదీర్ఘ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సైకిల్ యాత్ర ద్వారా రాబిన్ సింగ్ నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. నానాటికి పర్యావరణం కాలుష్య కోరల్లో చిక్కుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతింటోందని, పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహార పదార్థాలు కలుషితం అవుతున్నాయని, ఈ పరిణామం ప్రాణకోటి మనుగడకే ప్రమాదకరంగా పరిణమించిందని ఆవేదన వెలిబుచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను తమ ప్రథమ కర్తవ్యంగా భావిస్తూ, ఆ దిశగా అంకితభావంతో కృషి చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు వాడే విధంగా చూడాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వాడకం పూర్తిగా వీడాలని పిలుపునిచ్చారు. బాటిళ్లలో నీటిని తాగడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేశారు. కరోనా సమయంలో ఆక్సిజన్ కొరత ఏర్పడిందని గుర్తు చేస్తూ మొక్కలు నాటి ప్రాణవాయువును పెంచుకోవాలని సూచించారు. ఈ సందేశాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజలలో ముఖ్యంగా యువత, విద్యార్థులలో అవగాహన పెంపొందించేందుకు తాను 2022 అక్టోబర్ 06న కన్యాకుమారి నుంచి సైకిల్ యాత్ర చేపట్టానని రాబిన్ సింగ్ తెలిపారు. ఇప్పటి వరకు తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, అసోం, మేఘాలయ, బీహార్, ఉత్తర ప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఢిల్లీ, గోవా తదితర ప్రాంతాల మీదుగా 448 రోజులలో 26వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర పూర్తి చేశానని వివరించారు. ఛత్తీస్ గఢ్ మీదుగా భోపాల్ వరకు తన యాత్ర కొనసాగుతుందన్నారు.

అభయ హస్తం కేంద్రాల వద్ద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

టైమ్స్ అఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని 7,8,9,10,11,12 వార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వ హిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం కేంద్రాలను మున్సి పల్ కమీషనర్ ఖమర్ అహ్మద్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి శుక్రవారం పరి శీలించారు. కేంద్రాలలో ప్రజలకు ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అడిగి తెలుకున్నారు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజల పట్ల అధికారులు మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ శివనందం,ఏ ఈ శ్రీనివాస్,కౌన్సిలర్ శరత్ రెడ్డి, అఖిల్, పౌల్, సావిత్రి, శంషున్నీషా బేగం, అలీమ్, అశ్వక్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 30-12-2023

నేడు జిల్లాలో 117 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రజాపాలన మూడవ రోజు (30-12-2023) శనివారం జిల్లాలో 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 117 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండల/గ్రామ/మున్సిపాలిటీలలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు. ఉదయం షెడ్యూల్ లో 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు బోనకల్ మండలం బోనకల్, చిరునోముల, చింతకాని మండలం చిన్నమండవ, కొదుమూరు, ఏన్కూరు మండలం సూర్యాతండా, రాజలింగాల, కల్లూరు మండలం బత్తులపల్లి, మర్లపాడు, పాయపూర్, కామేపల్లి మండలం బర్లగూడెం, కొమ్మినేపల్లి, ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి, ఆరెకోడు, కొణిజర్ల మండలం ఉప్పలచలక, గోపవరం, కూసుమంచి మండలం కిష్టాపురం,మల్లెపల్లి, బోడియాతండా, మధిర మండలం నాగవరప్పాడు, అల్లినగరం, మధిర మున్సిపాలిటీ 15వ వార్డు, ముదిగొండ మండలం ముత్తారం, మేడేపల్లి, నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం, కొంగర, పైనంపల్లి, పెనుబల్లి మండలం టేకులపల్లి, కొత్తకారాయిగూడెం, రఘునాథపాలెం మండలం కోటపాడు, ఈర్లపూడి, కామంచికల్, సత్తుపల్లి మున్సిపాలిటీ 7వ వార్డు, 8వ వార్డు, సత్తుపల్లి మండలం బుగ్గపాడు, సింగరేణి మండలం దుబ్బతండా, చీమలపాడు, గుట్టకింది గుంపు, తల్లాడ మండలం మిట్టపల్లి, అన్నారుగూడెం, తిరుమలాయపాలెం మండలం హైదరసాయిపేట, ఎర్రగడ్డ, కాకరవాయి, వేంసూరు మండలం రాయుడుపాలెం, లింగపాలెం, వైరా మండలం పాలడుగు, కెజి సిరిపురం, వైరా మున్సిపాలిటీ 5 వ వార్డు, ఎర్రుపాలెం మండలం నర్సింహాపురం, పెద్దగోపవరం, మధ్యాహ్నం షెడ్యూల్ లో 2.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బోనకల్ మండలం ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం, చింతకాని మండలం సీతంపేట, వందనం, ఏన్కూరు మండలం హిమాంనగర్, ఆరికాయలపాడు, కల్లూరు మండలం కప్పలబందం, తెలగారం, వీనవల్లి, కామేపల్లి మండలం మద్దులపల్లి, కొమ్మినేపల్లి, ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి, తీర్దాల, కొణిజర్ల మండలం గుబ్బగుర్తి, లింగగూడెం, కూసుమంచి మండలం పోచారం, గోరిలపాడు తండా, నర్సింహులగూడెం, మధిర మండలం మళ్లారం, రాంచంద్రపురం, మధిర మున్సిపాలిటీ 6 వ వార్డు, ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురం, కట్టకూరు, నేలకొండపల్లి మండలం శంకరగిరి తండా, అప్పలనర్సింహాపురం, పెనుబల్లి మండలం పార్థసారధిపురం, కర్రిగూడెం, రాంచందర్‌రావు బంజర, రఘునాథపాలెం మండలం కోయచెలక, హరియాతండా, పువ్వాడనగర్, సత్తుపల్లి

మున్సిపాలిటీ 18 వ వార్డు, 9 వ వార్డు, సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి, సింగరేణి మండలం రేగులగూడెం, నానునగర్‌తండా, భాగ్యనగర్‌తండా, తల్లాడ మండలం నూతనకల్, అన్నారుగూడెం, తిరుమలాయపాలెం మండలం జల్లెపల్లి, కొక్కిరేణి, కాకరవాయి, వేంసూరు మండలం మద్దులగూడెం, వైరా మండలం కొండకొడిమ, నారపనేనిపల్లి, వైరా మున్సిపాలిటీ 6 వ వార్డు, ఎర్రుపాలెం మండలం గట్లగౌరారం, అయ్యవారిగూడెం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉదయం 2వ డివిజన్, పాండురంగాపురం, 14వ డివిజన్ కొత్తగూడెం, గొల్లగూడెం, మధురానగర్, 15 వ డివిజన్ అల్లిపురం, రుద్రంకొట, పుట్టకోట, 16వ డివిజన్ ధంసలాపురం, అగ్రహారం, కొత్తూరు, మధ్యాహ్నం 2వ డివిజన్ పాండురంగాపురం, 14వ డివిజన్ కొత్తగూడెం, గొల్లగూడెం, మధురానగర్, 15 వ డివిజన్ అల్లిపురం, రుద్రంకోట, పుట్టకోట, 16 వ డివిజన్ ధంసలాపురం న్యూకాలని, అగ్రహారం, కొత్తూరుప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే,ఎంపీ

ఆస్తులను తిరిగి ఇప్పించే బాధ్యత మాది.
అంతకుడుకి శిక్షపడేంతవరకు నిద్రపోము.

టైమ్స్ అఫ్ వార్త బి మాక్లూర్.

మా క్లూర్ కేంద్రానికి చెందిన ప్రసాద్ తో సహా వారికుటుంబం,హంతకుడు మేడిద ప్రశాంత్ చేతిలోఆస్తి కోసం హత్యాగావింప బడ్డ సంగతి తెలిసిందే.శుక్రవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్,అలాగే ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాజేష్ రెడ్డి ప్రసాద్ ఇంటికి వెళ్లి అతని తల్లి సుశీల, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ హంతకుడు ప్రశాంత్ ను, హత్యకు సహకరించిన వారిని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకునేవిధంగా, ప్రశాంత్ కు ఉరిశిక్షపడే విదంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి, శిక్ష అమలు పడేవిధంగా కృషి చేస్తామని అన్నారు. అలాగే ప్రసాద్ ఆస్తిని, వారి తల్లి సుశీల కు చెందేవిదంగ, కచ్చితమైన చర్యలు చేయదుతామని అన్నారు.వీరివెంట మండల బీజేపీ అధ్యక్షులు రామావత్ సురేష్, జిల్లానాయకులు గంగోని సంతోష్, స్థానికులు, బీజేపీ నాయకులు అనిల్ కులకర్ణి, బ్యాగరి నర్సయ్య, యువనాయకులు రవియాదవ్, హన్మగౌడ్ , నారేష్ గౌడ్, బోయి రమణ, నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళ కానిస్టేబుల్ కు పోలీసుల నివాళులు

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మి దేవిపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న 2011 బ్యాచ్ కు చెందిన మహిళ కానిస్టేబుల్ యం.స్వాతి మరణించడంతో ఈరోజు తన స్వగ్రామమైన నేలకొండపల్లి మండలం గోకినేపల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.ఖమ్మం నగరంలోని ఖానాపురం హావేలి ప్రాంతంలో నివాసం ఉంటున్న స్వాతి మరణ వార్త తెలుసుకున్న కొత్తగూడెం డివిస్పీ రహెమాన్, లక్ష్మి దేవిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సంతోష్, తోటి పోలీసు సిబ్బంది, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ జానిమియా మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్

టైమ్స్ అఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ఓ కళాశాలలో చదువుతున్న విద్యార్థి కళాశాల నుండి తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గం మధ్యలో పట్టణంలోని నీటి పారుదల శాఖ అతిథి గృహం ముందు ఫీడ్స్ తో పడిపోవడం జరిగింది.అది చూసిన స్థానిక కానిస్టేబుల్ సురేష్ తన సొంత వాహనంలో కానిస్టేబుల్ ప్రవీణ్ సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి రక్షించాడు.వైద్యులతో సంప్రదించి చికిత్స అందింపజేశారు.అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులు, విద్యార్థిని తల్లి తండ్రులు, పోలీస్ కానిస్టేబుల్ సురేష్,ప్రవీణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

వీరశైవ లింగాయత్ లింగ బలిజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దినేష్ పటేల్

టైమ్స్ అఫ్ వార్త-బోధన్

వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హైకోర్టు న్యాయవాది బోధన్ పట్టణానికి చెందిన దినేష్ పాటిల్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నా పై నమ్మకంతో మూడో సారి బాధ్యతలు అప్పచెప్పినందుకు రాష్ట్ర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప,రాష్ట్ర అధ్యక్షులు పట్లోల్ల సంగమేశ్వర్,సెంట్రల్ కమిటీ సభ్యులకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్త వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు దినేష్ పాటిల్ కృతజ్ఞతలు తెలిపారు. ఓబీసీ కొరకు మహా ఉద్యమం చేయడానికి,వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఫైనా న్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు అందే విధంగా చూస్తానని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొందరలో నూతన కమిటీలు వేస్తామని అన్నారు.

హర్యానా ఖో ఖో పోటీలకు పోచంపాడు గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపిక

టైమ్స్ అఫ్ వార్త. మెండోరా

పోచంపాడు గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు హర్యానాలో జరిగే ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్. తారా సింగ్ తెలిపినారు తమ పాఠశాల విద్యార్థులు. ఏ చరణ్ తేజ. ఏ సిద్దు.మనోజ్. గణేష్ జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనడం ఆనందదాయకమని ఏటిపి ఎం శ్రవణ్ మహేశ్వరం ఏ సి ఓ సుద్దాల హరిష గౌడ్ డిప్యూటీ వార్డెన్ శ్రీమతి వసంత జి శ్రీనివాస్ తెలిపినారు పాఠశాల విద్యార్థులు జాతీయ క్రీడలకు ఎంపిక అయ్యేవిధంగా శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ సంజీవ్ ను అభినందించారు

నేడు ఠాణాకలాన్ కి ఎంపీ అరవింద్ రాక..

టైమ్స్ అఫ్ వార్త, ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో నేడు నిర్వ హించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్య క్రమానికి నిజా మాబాద్ ఎంపీ అరవింద్ ఠాణాకలాన్‌కు రాను న్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు ఇంద్ర కరణ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఎడపల్లి మండలంలో కొన సాగుతున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా నేడు ఠాణా కలాన్ గ్రామంలో నిర్వహిస్తున్న నే పథ్యంలో నేడు ఉ దయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ప్రజా ప్రతి నిధులు, నాయకులు యువకులు,పార్టీ కార్యకర్తలు ప్రతీ ఒక్కరు హాజరు కావాలని కోరారు.

కొవిడ్ పై ఆందోళన వద్దు

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా, జిసి సుబ్బారాయుడు

టైమ్స్ అఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రస్తుతం వ్యాపిస్తున్న కొవిడ్ పై ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అవగాహన కలిగి ఉండి శుభ్రత పాటించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా, జిసి సుబ్బారాయుడు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎస్ఓ డా, ఫయాజ్ తో కలిసి కొవిడ్ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, కొవిడ్ వ్యాప్తిపై ప్రజలు భయాందోళన చెందవలసిన అవసరం లేదని, కొవిడ్ వైరస్ వ్యాప్తి నియంత్రణపై అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. జిల్లాలోని 152 ప్రభుత్వ ఆసుపత్రులు, 17 (ప్రైవేట్ ఆసుపత్రులలో కొవిడ్ చికిత్స అందించడం జరుగుతుందని, 246 ఐసియు పడకలు, 372 ఐసోలేషన్ పడకలు, 77 వెంటిలేటర్స్, 502 సాధారణ పడకలు అందుబాటులో ఉంచడంతో పాటు 175 మంది వైద్యులు, 426 మంది వైద్య సిబ్బంది, 491 మంది పారామెడికల్ సిబ్బందిని నియమించడం జరిగిందని, 304 ఆక్సీమీటర్లు, 7 వేల 348 పిపిఈ కిట్లు, 20 వేల 715 మాస్కులతో వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న జెఎన్ -1 వేరియంట్ వైరస్ నియంత్రణపై ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉన్నారని, ప్రతి రోజు 10 మందికి పరీక్షలు చేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కొత్త వేరియంట్ ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుందని, 10 సంవత్సరాల లోపు పిల్లలు, 60 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులు, గర్భిణులు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సామాజిక దూరం పాటించడం, మాస్క్ ధరించడం, చేతులు శుభ్రపర్చుకోవాలని, అవసరమైతేనే బయటకు వెళ్ళాలని తెలిపారు. వేరియంట్లో జ్వరం, దగ్గు, గొంతునొప్పి, శాసలో ఇబ్బందులు తలెత్తుతాయని, అనుమానం ఉన్నట్లయితే వెంటనే టెస్ట్ చేసుకొని అవసరమైన మందులు వాడాలని, ఆసుపత్రులలో అన్ని రకాల చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కొవిడ్ వ్యాప్తి నియంత్రణ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి వై సంపత్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిచందర్ రెడ్డి, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఐఎన్టియుసి



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మికుల పక్షాన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి ఎల్లప్పుడూ ఉంటుందని యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలకు గాను 06 ఏరియాలో ఐఎన్టీయూసీ గెలిపించిన కార్మికులకు, అదే విధంగా సింగరేణి వ్యాప్తంగా ఐఎన్టియుసి కి ఓట్లు వేసి, ఆదరించిన కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా యూనియన్ రెండో స్థానంలో నిలిచినప్పటికీ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు 39 డిమాండ్లు, ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో కార్మికులు ఇచ్చిన హామీ మేరకు నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కృషి చేస్తామని, ప్రైవేటీకరణ నిలువరిస్తామని తెలిపారు.అదేవిధంగా కార్మికులకు సొంతింటి కల అమలుకై కార్మికులకు 250 గజాల స్థలం ఇప్పించి,ఇంటి నిర్మాణానికి 20లక్షల రూపాయల వడ్డీ లేని రుణం ఇప్పిస్తామన్నారు.కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తామని,మహిళా కార్మికులకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. సింగరేణిలో అనుబంధ పరిశ్రమల ఏర్పాటు సైతం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచిన,ఓడిన సింగరేణి మనుగడకు, అభివృద్ధి, కార్మిక వర్గ ప్రయోజనాలకు, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.ఏరియాలో స్వల్ప తేడాతో రెండో స్థానంలో ఐఎన్టీయూసీ నిలిచిందని, అయినప్పటికీ ఐఎన్టియుసి గెలిచినా,ఓడిన కార్మికులకు ఎల్లప్పుడూ భరోసాగా ఉంటూ, కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, నాయకులు పుల్లూరి లక్ష్మణ్, దొరిశెట్టి చంద్రశేఖర్, బత్తుల వేణు, వెంకటస్వామి రాజేంద్రప్రసాద్, స్వామి, సివి రమణ, ఇప్ప సమ్మయ్య, శ్రీనివాస్, చారి, సంపత్, శ్రీకాంత్, కమల్, భీమారపు సదయ్య, ఈ యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ కోరారు. ప్రజా పాలన ఐదు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం సైతం పట్టణంలోని అన్ని వార్డులలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని 7,8,9,10 వార్డులలో పర్యటించి, ఏర్పాటుచేసిన ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను పరిశీలించారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటలు నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీ లైనటువంటి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రజలు తమకున్న ఇబ్బందులు ఇతర సమస్యలపై సైతం దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేయవచ్చునన్నారు. ప్రజలందరూ తమ వార్డులో ఏర్పాటు చేసిన సమీప దరఖాస్తు కేంద్రాలలో తమ దరఖాస్తులను అందజేయాలని, దరఖాస్తు పత్రాలు సైతం మున్సిపల్ సిబ్బంది అందజేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అతి త్వరలో పట్టణాన్ని అభివృద్ధి చేస్తారని, ప్రతి ఒక్కరూ 5 గ్యారెంటీ పథకాలు వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా వార్డులలో ఉన్న ఇంచార్జ్ లు ఎప్పటికప్పుడు ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పోలీస్, మెప్మా, ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన ప్రజా పాలన మహోత్సవం

టైమ్స్ అఫ్ వార్త ఎ బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో శుక్రవారం రెండవ రోజు తెలంగాణ నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన మహోత్సవం కొనసాగింది. ఆయా వార్డు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ప్రజలు భారీ సంఖ్యలో హాజరై అభయస్తం 5 గ్యారంటీ పథకం దరఖాస్తు ఫారాలను నింపి సంబంధిత వార్డ్ అధికారులకు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్ల అధికారులు, ఆర్పీలు, సంబంధిత అధికారులు, ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (30-12-23)F_times of varha main (13-2).qxd 12/30/2023 7:00 AM Page 4

అర్హులైన లబ్ధిదారులకే 6 గ్యారంటీల ప్రజాపాలన పథకాలు

జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ)

సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు 6 గ్యారంటీల పథకాలు అందజేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండలం మల్కలపేట, చెన్నూరు పట్టణంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమాభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో 6 గ్యారంటీల పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత అధికారుల ద్వారా దరఖాస్తు ఫారాలు అందించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి వార్డు, గ్రామ సభ వద్దకు రావాలని, దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, అర్హత గల లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. జనవరి 6, 2024 వరకు (ప్రభుత్వ సెలవులు మినహాయించి) ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 311 గ్రామపంచాయతీలు, 7 పురపాలక సంఘాలలో దరఖాస్తుల స్వీకరణ కొరకు 1 వేయి 702 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాలలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ కొరకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, దరఖాస్తుల స్వీకరణలో స్త్రీ, పురుషులకు వేర్వేగా క్యూ లైన్లు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారీకేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని, స్వీకరించిన దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ప్రతి దరఖాస్తుకు ఒక ప్రత్యేక సంఖ్యను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న షాది ముబారక్

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కు లను పంపిణీ చేయాలని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పెర్క రామ కృష్ణ శుక్రవారం బోధన్ ఆర్డీవో కార్యాలయ అధికారి విట్ఠల్ కు వినతి పత్రం అందజేశారు.గత ప్రభుత్వంలో మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉండగా ఎన్నికల కోడ్ దృష్ట్యా పంపిణీకి నోచు కోలేక పోయాయని అన్నారు.కావున అధికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న చెక్కులను లబ్ధిదారులకు అందజేయాలని కోరారు.

హరీష్ రావు ని కలిసిన సోషల్ మీడియా వారియర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, టైమ్స్ ఆఫ్ వార్త

డోర్నకల్ నియోజక వర్గంలోని చిన్న గూడూరు మండలానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ భాదావత్ సురేష్,మాజీ మంత్రి హరీష్ రావుని కలిశారు.ఈ రోజు పురుషోత్త మయగూడెం లో ఆయన ఒక ప్రయివేట్ కార్యక్రమానికి హాజరు కాగా వారిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

భారత్ గౌరవ్ సమ్మాన్ కు ఎంపికైన రాజలింగు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోని జ్యోతి నగర్ కు చెందిన డా, రాజలింగు మోతె అడ్వకేట్ భారత్ గౌరవ్ సమ్మాన్-2023 అవార్డు కు ఎంపికయ్యారు. ఈ అవార్డులో భాగంగా సంఘసంస్కర్త, సమాజ ప్రభావశీలుడుగా ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కలవల సతీష్ కుమార్, శ్రీరాంపూర్ డివిజన్ బీఎంఎస్ నాయకులు అవునూరి రమేష్, పట్టణ దళిత నాయకులు మంతెన మధు తదితరులు ఆయనను పట్టణం లోని సఖ్యత కేంద్రంలో ఘనంగా సన్మానించారు.

ఎలక్ట్రికల్ పరికరాల పనితీరుపై విద్యార్థులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పట్టణంలోని రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జెసి) విద్యార్థులు పారిశ్రామిక క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం బోధన్ పట్టణం లోని ఓ ఎలక్ట్రానిక్స్ షాప్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ నిపుణులు ఎలక్ట్రానిక్ వస్తువులపై, వాటి పని తీరు గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల సందేహాలను తీర్చారు.ఈ సందర్భంగా పాఠశాల వోకేషనల్ ఉపాధ్యా యురాలు శాంతి మాట్లాడుతూ విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్ అంశాలపై అవగాహన కల్పించేందుకు పారిశ్రామిక క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ పరిశీలనలో భాగంగా ఎలక్ట్రికల్ వస్తువులు ఎలా పనిచేస్తాయి, వాటి పనితీరు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ విధులు నుర్వహించి, బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన చంద్ర మూర్తి, శ్వేత, దీపిక ఉపాధ్యాయులకు మెమెంటో, శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను చూసి విద్యార్థినీ విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. గతంలో పాఠశాలలో విధులు నిర్వహించిన స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాకిషన్, ఉపాధ్యాయులు జంగం శ్రీశైలం, సంజీవ్, సాయిలు, సాదిక్, సంజీవ్, నవీన్, మీనా, నవీన, సుష్మ, నీలిమ, గీత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చు వివరాలను గడువు లోపు సమర్పించాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఇటీవల జరిగిన రాష్ట్ర శాసన సభ - 2023 ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలోని ఆయా సెగ్మెంట్ల నుండి పోటీ చేసిన అభ్యర్థులందరూ ఎన్నికల సందర్భంగా చేసిన ఖర్చు మొత్తాలను సరిచూసుకుని, అవసరమైన వివరాలను నిర్ణీత గడువులోపు సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ సూచించారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు చేసిన ఖర్చుల వివరాలను సరి పోల్చుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్లో) లోని సమావేశ మందిరంలో శుక్రవారం రికన్సీలేషన్ నిర్వహించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు శక్తి, పాటిల్ చిన్మయి ప్రభాకర్ లు విచ్చేసి, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను, వ్యత్యాసాలను పరిశీలన జరిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చుకు సంబంధించి రోజువారీ ఖాతా రిజిస్టర్, నగదు లావాదేవీల రిజిస్టర్, బ్యాంక్ రిజిస్టర్, స్టేట్‌మెంట్ (పార్ట్-1 నుండి వరకు),షెడ్యూల్ లో 1 నుంచి 11 వరకు గల ఎన్నికల ఖర్చుల వివరాలను సరి చూసుకుని సరైన క్రమసంఖ్యతో కూడిన అన్ని బిల్లులు, వోచర్లు, ఒరిజినల్ అఫిడవిట్, స్వీయ ధృవీకరణతో కూడిన బ్యాంకు స్టేట్‌మెంట్ తదితర వాటిని ఎన్నికల ఫలితాలు ప్రకటించబడిన 30 రోజులలోపు సమర్పించాల్సి ఉంటుందన్నారు. గడువు ముగియనున్న నేపథ్యంలో రికన్సీలేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్యానర్స్, పోస్టర్స్, దినపత్రికలు, టీవీ ఛానల్ లో ఇచ్చిన యాడ్స్ వివరాలు, వాటికైనా ఖర్చుల వివరాలు కూడా తెలియజేయాలని సూచించారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లకు సరైన రీతిలో ఖర్చుల వివరాలను సమర్పించేలా ఏఈఓలు మార్గనిర్దేశం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను సకాలంలో, నిర్ణీత పద్దతిలో సమర్పించని పక్షంలో అలాంటి వారికి నోటీసులు జారీ చేస్తామని, నిర్ణీత కాల వ్యవధిలోపు స్పందించని వారిపై ఆర్.పీ.చట్టం, 1951లోని సెక్షన్ 10 ప్రకారం అనర్హత విధించాలని కోరుతూ ఎలక్షన్ కమిషన్ కు లేఖ పంపడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ.సి ద్వారా అనర్హులుగా ప్రకటించబడిన వారు మూడేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కోల్పోతారని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య, ఆయా నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన అభ్యర్థుల ఏజెంట్లు పాల్గొన్నారు.

నేడు ప్రజా పాలన సభలు జరిగే గ్రామాల వివరాలు ఇవే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ నెల 30 శనివారం రోజున జిల్లాలోని 93 గ్రామాలలో ప్రజాపాలన సభలను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి జయసుధ తెలిపారు. డీపీఓ తెలిపిన ప్రకారం శనివారం ప్రజాపాలన కార్యక్రమం కొనసాగనున్న గ్రామాల వివరాలిలా ఉన్నాయి. ఆర్మూర్ నియోజకవర్గం లోని జిజి.నడకుడ, నికాల్పూర్, బాద్గుణ, సీహెచ్.కొండూరు, షాపూర్, ఉమ్మెడ, మిర్దాపల్లి, రాంచందర్పల్లి, గోవింద్ పెట్, రాంపూర్, అంకాపూర్, ఇస్సాపల్లి, మదనపల్లి, సట్లపూర్ తండా, చెక్కి, వల్లభాపుర్ లలో ప్రజాపాలన సభలు నిర్వహించనున్నారు. అదే విధంగా బాల్కొండ నియోజకవర్గంలోని బోదేపల్లి, వన్నెల (బి), ముచ్కూర్, సంతోష్ నగర్ తండా, పళ్ళికొండ, సుదర్శన్ నగర్ తండా, ముప్కాల్, బుస్సాపూర్, చాకిరియాల్, కోడిచెర్ల, సావెల్, దొంపాల్, మోర్తాడ్, బోధన్ నియోజకవర్గం లోని భూలక్ష్మి క్యాంప్, పెంటాకాలాన్, పెంటాఖుర్దు, పెంటాఖుర్దు క్యాంప్, నవీపేట్, స్టేషన్ ఏరియా, నాగేపూర్, పొతంగల్, వీరన్నగుట్ట, వీరన్నగుట్ట తండా, కందకుర్తి, సాటాపూర్, మందర్న, సాలంపాడ్, తానాకలాన్, ఎడపల్లి, అంబం (వై), ఏ.ఆర్.పీ క్యాంప్, నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ పరిధిలోని చల్లగరిగా, ధనంబండతండా, బెలియాతండా, మరియతండా, అమృతపూర్, గొల్లపల్లి, బర్దీపూర్, ముల్లంగి (ఐ), డోన్కల్, జి.కె.తండా, సిర్నాపల్లి, స్టేషన్ తండా, మాదాపూర్, మునిపల్లి, నల్లగుట్ట తండా, సికింద్రాపూర్, న్యాల్కల్, సిర్పూర్, బాడ్సి, సింగంపల్లి, జలాల్పూర్, పాల్ద, చక్రధర్ తండా, గాంధీనగర్, జంగిలోడి తండా, నర్సింగ్ పల్లి, గుడిమెట్ల తండా, సర్పంచ్ తండా గ్రామాలలో, బాల్కొండ నియోజకవర్గంలోని హాసకొత్తూర్, కోనాపూర్, అమీర్ నగర్, చౌట్పల్లి, పడగల్, జానకంపేట్, బాన్సువాడ సెగ్మెంట్ లోని దేవునిగుట్ట తండా, కొత్తపల్లి, రాంపూర్, సుద్దులం, హంగర్గా, హంగర్గాఫారం, బొప్పాపూర్, చిక్కడపల్లి, శ్రీనగర్, వర్ని, హుమ్నాపూర్, నెహ్రూనగర్ గ్రామాలలో ప్రజాపాలన సభలు జరుగనున్నాయి.

ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రములో గ్రామపంచాయతి కార్యలయము వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు కార్యక్రమానికి ప్రజలనుండి విశేష స్పందన లభించింది. కార్యక్రమాన్ని మాక్లూర్ మండల తహసీల్దార్ షబ్బీర్ దగ్గరుండి పరిశీలించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ స్థానిక సర్పంచ్ బోయినిపల్లి అశోక్ రావు, పంచాయతి సెక్రెట్రి రాజేష్ తో కలిసిన షామియానాలు వేయించి,కౌంటర్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమములో వ్యవసాయశాఖ,విద్యుత్తు శాఖ, ఐకేపీ, అంగన్వాడి అధికారులు పాల్గొని, దరఖాస్తు, ప్రజలు అందించిన ఫారాలను నింపి, సరియైన పత్రాలు చూసి, ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న మిమ్స్ డిగ్రీ కళాశాల పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు ఆర్డీవో కార్యాలయ అధికారి విఠల్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు బదిలీ సర్టిఫికెట్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. స్కాలర్ షిప్ మీద అడ్మిషన్ తీసుకొని ఇప్పుడు ఫీజులు కట్టాలని ఇబ్బందులు పెడుతున్నారని విద్యార్థులు వాపోయారు.కళాశాలలో కనీస వసతులు లేవని అనేక రకాలుగా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నా మిమ్స్ కళాశాల పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి,నాయకులు నవదీప్,విజయ్,ధన్‌రాజ్,ప్రశాంత్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పొడిగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఉపకార వేతనాల దరఖాస్తు గడువు తేదీని పొడగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు కోరారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలకు (స్కాలర్షిప్) సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 31న ముగుస్తుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉపకార వేతనాల కోసం ఆదాయ, కుల ధ్రువ పత్రాల కొరకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. రెండు నెలలు గడుస్తున్న ధ్రువ పత్రాలు అందని పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారని ఎస్ఎఫ్ఐ బోధన్ డివిజన్ కార్యదర్శి సాయికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ చాలా అధ్వాన పరిస్థితికి చేరిందన్నారు. నాలుగు సంవత్సరాల నుండి బకాయి ఉన్న 7792 కోట్ల ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల పట్ల ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 30-12-2023

దరఖాస్తులు నింపడంలో తప్పులు చేయరాదు

దరఖాస్తులను ముందుగా చదువుకొని తర్వాతనే పూర్తి చేయాలి...

పూర్తిచేసిన దరఖాస్తులు 2024 జనవరి ఆరవ తేదీ లోపుగా ఇవ్వవచ్చు.

దరఖాస్తులను నింపేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించాం...

దరఖాస్తులను నింపేందుకు డబ్బులు వసూలు చేసిన, దరఖాస్తులను జిరాక్స్ తీసిన కఠిన చర్యలు తీసుకుంటాం

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ప్రజలు దరఖాస్తులను అందించే విషయములో త్వరపడి తప్పులు రాయరాదని జనవరి 6వ తేదీ లోపుగా ఇచ్చేందుకు అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రు నాయక్ తెలిపారు. శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా సిరోల్ మండలం మన్నెగూడెం గ్రామం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అభయ హస్తం గ్యారెంటీల పథకాలకు అందజేసే దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారులు అందించే ప్రతి దరఖాస్తును స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తును త్వరగా అందించాలని ఉద్దేశంతో తప్పులు రాస్తూ వృధా చేయరాదన్నారు. దరఖాస్తులను నింపేందుకు కూడా ప్రభుత్వం సిబ్బందిని నియమించిందని తెలియజేశారు. పూర్తి చేసిన దరఖాస్తుకు రేషన్ కార్డు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేసి అందచేయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులు అదనంగా కావలసిన లబ్ధిదారులు అధికారులను సంప్రదించాలి. అంతేగాని జిరాక్సు తీయరాదని పూర్తి చేసేందుకు డబ్బులు వసూలు చేసిన అధికారులకు తెలియచేయాలని ప్రజలకు సూచించారు. ప్రజలను ఇబ్బందులు పెడితే సహించమని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పంపిణీలో కానీ స్వీకరించడంలో గాని ఎటువంటి జాప్యం ఉండకూడదని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు పూర్తి చేసిన దరఖాస్తును ప్రభుత్వ విప్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జిల్లా నోడల్ అధికారి అనిల్ కుమార్ తాసిల్దార్ నరేష్ వైద్యశాఖ అధికారులు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందూరు యువత కార్యక్రమాలు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న ఇందూరు యువత బృందం

మనశ్శాంతి కోవెల ఆశ్రమానికి సహకారం అందిస్తా... అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మానవత్వానికి నిలువెత్తు నిర్వహణంగా నిలుస్తున్నాయని పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా స్వచ్ఛంద సేవ సంస్థల వ్యవస్థాపక నిర్వాహకులు ప్రశంసించారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 12వ వార్షికోత్సవ వేడుకలను హృదయ స్పందన - 2023 పేరుతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ నియోజకవర్గ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, విశిష్ట అతిథిగా పార్లమెంటు సభ్యులు అరవింద్ ధర్మపురి, గౌరవ అతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఆత్మీయ అతిథిగా డాక్టర్ ప్రతిమా రాజ్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు జిల్లా కేంద్రానికి చెందిన సాయి దేవిక అనే అమ్మాయి ఆనారోగ్య పరిస్థితి రీత్యా ఆమె కుంటుంబానికి చేయూతగా రూ.45000/- ఆర్థిక సహకారం అందించారు. ఇందూరి యువత సంస్థలో భాగస్వామి కావడం గొప్ప విషయం.. ఎమ్మెల్యే ధన్పాల్ అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ... ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు మరువలేనివి అందరికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. తాను ఆ సంస్థలో భాగస్వామిగా ఉండటం గొప్ప విషయం అన్నారు. మనశ్శాంతి కోవెల ఆశ్రమానికి సహకారం అందిస్తానని తెలిపారు. దశాబ్ది తర్వాత ఇందూరు యువతకు అసలైన గుర్తింపు లభించింది... ఎంపీ ధర్మపురి అరవింద్ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ... 12 ఏండ్ల ఈ ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలకు నిజమైన గుర్తింపు ఈ రోజు లభించిందని అన్నారు. తన సహకారం ఎప్పుడు అవసరముందన్న నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. మానవతా విలువలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది... ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నుంచి ప్రతి ఒక్కరు నేర్చుకోవలసింది చాలా ఉందని, మానవతా విలువలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. అనంతరం అతిథుల చేతులమీదుగా కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, దారం గంగాధర్, సూమీల శర్మ, స్రవంతి రెడ్డి, కాసుల సాయితేజ, వాల బాలకిషన్, సుభాష్ పద్మ, వినయ్ కుమార్, సుజాత రెడ్డి, పుష్పవతి, జగన్మోహన్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగుతున్న ప్రజాపాలన

దరఖాస్తుల లేమితో జనాల ఆగ్రహం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం నిన్నటి నుండి ప్రారంభం కాగా రెండవ రోజు కూడా శుక్రవారం పకడ్బందీగా కొనసాగుతుంది. వడ్డేపల్లి,ఎమ్మెస్సిఫారం,మంగల్ పహాడ్, నెహ్రూనగర్ గ్రామాలలో ఎనిమిది గంటల నుండి ప్రారంభమైన ప్రజాపాలనలో ప్రజల నుండి అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో మమేకమై అధికారులు ఈప్రక్రియను కొనసాగిస్తున్నారు. ప్రజలు దరఖాస్తులను అందజేస్తున్నారు. అయితే ప్రజ పాలనకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ప్రజా పాలను కింద అభయహస్తం గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ మండలంలో జోరుగా కొనసాగుతుండగా పెద్ద సంఖ్యలో ప్రజలు తమ దరఖాస్తులను అందజేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల అభయాస్తం దరఖాస్తుల లేమితో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల దరఖాస్తులు లేకపోవడంతో అధకారులు వాటిని తెప్పించి ప్రజలకు అందజేస్తున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న జిరాక్స్ సెంటర్ల యజమానులు అభయాస్తం దరఖాస్తుల నకళ్లను విక్రయిస్తూ దండుకుంటున్నారు. కాగా జిరాక్స్ తీసుకుని వాటిని అప్లే చేస్తే వారి దరఖాస్తులు లెక్కలోకి రాదని ప్రభుత్వ అధికారులు ఇప్పటికే తెలియజేశారు. కొన్ని ప్రాంతాల్లో వాటిని జిరాక్స్ తీసి చిన్నపాటి వ్యాపారాన్నే నడుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన లాడ్జ్‌లు.. బాంకెట్ హాల్స్..

టైమ్స్ ఆఫ్ వార్త ం బాన్సువాడ:

వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న బాన్సువాడ పట్టణం. చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు నిత్యం ఏదో ఒక అవసరానికి బాన్సువాడ కు రాకపోకలు నిర్వహిస్తుంటారు. పట్టణంలో రోడ్లు రద్దీ గా నెలకొన్నాయి ప్రస్తుత పరిస్థితుల్లో హోటల్ వివిధ వ్యాపారాలు అభివృద్ధి చెందుతున్నాయి. దూరం ప్రాంతలనుండి వచ్చే ప్రజలకు రాత్రి అవుతే ఇబ్బందుల కలగకుండా విశ్రాంతి తీసుకువాడనికీ ఉపయోగపడేవి ఈ లాడ్జ్ లు బాన్సువాడ లో ప్రస్తుత పరిస్థితుల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా లాడ్జ్ ల వ్యవహార శైలి చూస్తె ప్రజలు ముక్కున వేలేసుకునే దుస్థితి నెలకొంది . బస్టాండ్ ప్రాంతంలోని ఓ లాడ్జ్ లో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు పక్క సమాచారంతో పోలీసులు రైడ్ చేయాగ స్త్రీ పురుషుడు ఇద్దరినీ అదుపు లో తీసుకున్నారు .గతంలో తాడ్కోల్ రోడ్డు ప్రాంతంలో గల ఓలాడ్జ్ లో యువతి యువకులు చిక్కారు . అసాంఘిక కార్యకలాపాలతో యువకులు పక్కదారి పడుతున్నారు .లాడ్జ్ లతో పాటు కొత్తదనం కనబరిచే బాంకెట్ హాల్స్ పట్టణం లో నెలకొల్పారు వాటిలో కూడా అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లాడ్జ్ బాంకెట్ హాల్స్ యాజమాన్యం ఇతండితో ఆగకుండా. యువకులను ఆకర్షించే విధంగా రాబోయే మూడు నాలుగు రోజుల్లో న్యూఇయర్ వేడుకల భాగంగా కొత్త ట్రెండ్ కు శ్రీకారం చుట్టిన ట్లు విశ్వనీయ సమాచారం మందు. విందు. చిందు .అనే విధంగా వివిధ లాడ్జ్ లలో బాంకెట్ హాల్స్ లో పెద్ద ఎత్తున జూదం అడిపించే ప్రయత్నలు ముమ్మరం చేస్తున్నాట్లు తెలిసింది .ఇలాంటి లాడ్జ్ పై పోలీసుల అప్రమత్తం నిఘా పెంచాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రజా పాలన లో భారీగా దరఖాస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త. మెండోరా

దూదిగాం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో భారీగా దరఖాస్తులు స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అధికారులు సెక్రెటరీ శ్రీనివాస్ భూమారెడ్డి, గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్, ఎంపీటీసీ దేవేందర్ లక్ష్మి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులు ప్రజల వద్ద నుండి స్వీకరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. మండల రెవెన్యూ అధికారి సంతోష్, రాజశేఖర్, శివరాజ్ , మరియు ఎంపీడీవో కార్యాలయం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తూ ప్రజల అనుమానాలకు జవాబుదారీగా పూర్తి బాధ్యత వహించడం జరిగింది.

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ మహోత్సవంలో పాల్గొంటున్న

కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు....



టైమ్స్ ఆఫ్ వార్త ం బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో శుక్రవారం నిజామాబాద్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి బసవరాజ్ పటేల్, కామారెడ్డి డిపిఓ శ్రీనివాస్, బీర్కూర్ ఎంపీడీవో, ఎమ్మార్వో, నాయకులు సత్య కిరణ్, గంగాధర్, లు పాల్గొన్నారు. వర్ని మండల కేంద్రంలో బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల్ తగిలేపల్లి గ్రామం లో శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాపకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి రాష్ట్ర మాజీ ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్ రావు తోపాటుకాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు, పాల్గొనడం జరిగింది

శ్రీ అయ్యప్ప నిత్య అన్న ప్రసాద వితరణ సేవా ట్రస్ట్ కరపత్రాల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త ం- బాన్సువాడ :

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న శ్రీ అయ్యప్ప నిత్య అన్నప్రసాద వితరణ సేవా ట్రస్ట్ కరపత్రాలను బాన్సువాడ మండల మహా పడిపూజ మహోత్సవంలో మాజీ మంత్రి,మాజీ స్పీకర్, నూతన అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ శాసనసభ్యులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి కరకములచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాన్సువాడ అయ్యప్ప వ్యవస్థాపక పెద్ద గురుస్వామి బెజగం శంకర్ గుప్తా మాట్లాడుతూ భక్తులందరికీ ప్రత్యేకంగా కూర్చోబెట్టి భారతీయ విధి విధానంలో భోజనం అందించే విధంగా కృషి చేసేందుకు నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని, వారి ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా శ్రీ అయ్యప్ప నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగిస్తామని తెలిపారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. గౌరవ అధ్యక్షులుగా బెజుగం శంకర్ గుప్త గురుస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కాసోజు నరసన్న చారి గురు స్వామి , ప్రధాన కార్యదర్శిగా మామిళ్ల రాజు గురుస్వామి, కోశాధికారిగా ర్యాల విట్టల్ రెడ్డి గురుస్వామి తో పాటు నలుగురు ఉపాధ్యక్షులు, నలుగురు సహాయ కార్యదర్శిలు, గౌరవ సలహాదారులుగా ముగ్గురు, 13 మంది కార్యవర్గ సభ్యులుగా వారు పేర్కొన్నారు.

నల్లపోచమ్మ జాతరలో ఇరు వర్గాల మధ్య గొడువ కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త నర్సాపూర్ మెదక్

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం అచ్చంపేట నల్లపోచమ్మ జాతరలో ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. యువకులందరూ డీజే బాక్స్ లు పెట్టుకుని బాక్స్ ల వద్ద నృత్యం చేస్తుండంగా వారిపై, ఎదుటి వారు దాడి చేసి కులం పేరుతో దూషించారని, దళితులు ఎస్ ఐ కి పిర్యాదు చేశారు. మండల ఎస్ ఐ శివకుమార్ 13 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామంలో విచారణ జరిపి కులం పేరుతో దూషించినట్లయితే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేస్తామని బాధితులకు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 30-12-2023

ప్రజాపాలన దరఖాస్తు సమర్పిస్తూ వృద్ధుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త నర్సాపూర్ మెదక్

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ప్రజాపాలన సభలో విషాదం చోటు చేసుకుంది. కాగజ్ మాదూర్ చెందిన కుసంగి లక్ష్మయ్య వయసు 58 ప్రజాపాలనలో దరఖాస్తు సమర్పించడానికి వెళ్లి శుక్రవారం కుప్పకూలీ పోయాడు. వెంటనే స్పందించిన స్థానికులు, అధికారులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గుండె పోటుతో మృతి చెందాడని వైద్యులు ప్రకటించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి యువకుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త రామాయంపేట మెదక్

మెదక్ జిల్లా రామాయం పేట మండల పరిధిలో 44 వ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక డబుల్ బెడ్ రూమ్ సమీపంలో హైదరాబాద్ వైపు నుండి కామారెడ్డి వైపు ద్వి చక్ర వాహనం పై వెళ్తున్న యువ కుడుని గుర్తు తెలియని వాహనం డీ కొట్టింది. వాహనం ఢీకొనడంతో తో బైక్ పై వెళ్తున్న వ్యక్తి రహదారీ పై అక్కడి అక్కడనే మృతీ చెందాడు. మృతుడి పూర్తి వివరాలూ తెలియాల్సి వుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు విచారణ చేపట్టారు.

కేంద్ర చలనచిత్ర సెన్సార్ బోర్డు మెంబర్

సామల వేణు నియమితులైన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొల్లా శంకర్, తెల్ల హరి కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అంతర్జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ మెజీషియన్ (ఇంద్రజాలికుడు) సామల వేణు కి కేంద్ర ప్రభుత్వం కేంద్ర చలనచిత్ర సెన్సార్ సలహా సభ్యుడుగా నియమించిన సందర్భంగా జాతీయ బీసీ సంఘం,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తెల్ల హరికృష్ణ,సామల వేణు మిత్రుడు కూకట్ పల్లి జన సేన పార్టీ నాయకుడు కొల్లా శంకర్ సామల వేణునీ శాలువా వేసి, పూల బొకేటను ఇచ్చి సన్మా నించి శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు,ఈ సందర్భంగా ఇరువురు మాట్లా డుతూ సామల వేణు భారత దేశంతో పాటు విదేశాల్లో మన సాంస్కృతిని బలోపితం చేయ డానికి కృషి చేశాడని,గతంలో బాలల చలన చిత్రోత్సవాల్లో జ్యూరీ మెంబర్ గా ఉన్నారని, ఆయన గత 42 ఏళ్లగా 34 కంటే ఎక్కువ దేశాల్లో 7 వేల ఎక్కువ మ్యాజిక్ షోలు ప్రద ర్శించారని మా మిత్రుడైన సామల వేణు కి కేంద్ర సెన్సార్ బోర్డు సలహా సభ్యుడుగా నియ మించి నందుకు కేంద్ర ప్రసార సమాచార మంత్రిత్వ శాఖ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డిని సన్మానించిన

కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు....

డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై అందరూ కృషి చేయాలి...తూము వేణు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ (115) డివిజన్ నుంచి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్,మేడ్చల్ జిల్లా యువ జన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బాలరాజు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మారుతి ఆధ్వ ర్యంలో డివిజన్‌లోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ముఖ్య నాయకులు బిమేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి,డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చించారు.

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కామాంధుడికి జైలు శిక్ష జరిమానా

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

కామంతో కళ్ళు మూసుకుపోయిన ఒక కామాంధుడు ముక్కుపచ్చలారని అభం శుభం ఎరుగని బాలికపై లైంగిక దాడికి పాల్పడిన సంఘటన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎల్బీనగర్ జోన్ డిసిపి సాయి శ్రీ తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన ముస్లిం కులానికి చెందిన సమీరా సల్మాన్ ఖాన్ దంపతులు బ్రతుకుతెరువు నిమిత్తం జిల్లెల్లగూడ రాఘవేంద్ర నగర్ కాలనీలో నివసిస్తున్నారు.బీహార్ రాష్ట్రానికి చెంది రాఘవేంద్ర నగర్ కాలనీలో నివసిస్తున్న తాజేబుల్(22) రాఘవేంద్ర నగర్ కాలనీలో చికెన్ సెంటర్ నడుపుతున్న సల్మాన్ ఖాన్ వద్ద సహాయకుడిగ ఉంటూ వారితో పాటుగా కలసి నివసిస్తున్నాడు.ఈ క్రమంలో 29-3-2022 సమీరా సల్మాన్ ఖాన్ దంపతుల కూతురు (6) రాత్రి పదిన్నర గంటల సమయంలో వారి ఇంట్లో నిద్రిస్తుండగా నిందితుడు తాజేబుల్ ఖాన్ ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని గమనించి బాలిక గదిలోకి వెళ్లి బట్టలు తొలగించి బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు.గతంలో ఇక్కడ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించి ప్రస్తుతం ఘట్కేసర్ పీఎస్ లో పనిచేస్తున్న ఎం.మహేందర్ రెడ్డి నిందితుడు తాజేబుల్ ఖాన్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. ప్రస్తుతం పటాన్ చెరువులో పనిచేస్తున్న నాటి వనస్థలిపురం ఏసిపి పురుషోత్తం రెడ్డి చార్జిషీట్

దాఖలు చేయడం జరిగింది. అభం శుభం తెలియని బాలికపై లైంగిక దాడి కి పాల్పడ్డ నిందితుడిని అత్యాచారం మరియు ఫోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి విచారణ వేగవంతం చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి రంగారెడ్డి జిల్లా ముందు హాజరుపరచగా ప్రాసి క్యూషన్ నిర్వహించి నిందితుడిని దోషిగా నిర్ధారించి తీర్పును ప్రక టించారు. ఇందుకుగాను నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 25 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోమలత, అదనపు పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి సునీత తో విచారణ జరిగింది. సకాలంలో సాక్షులందరినీ విచారణ జరిపిన కోర్టు పిసి యాదగిరి, రైటర్స్ ఓం ప్రకాష్ రెడ్డి, ఏం రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో రాచకొండ కమిషనరేట్ సి.పి జి సుధీర్ బాబు అభినందనలు తెలియజేశారు. వనస్థలిపురం ఏసిపి భీమ్ రెడ్డి,మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.కిరణ్ కుమార్, మహేందర్ రెడ్డి,కే. పురుషోత్తం రెడ్డి లైంగిక దాడి కేసులో పురోగతి సాధించి నిందితుడికి శిక్ష వేయించడంలో కృషి చేసిన పోలీసులకు రాచకొండ సిపి జి.సుధీర్ బాబు నగదు పారితోషికాన్ని అందజేశారన్నారు.

ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అందేలా చూస్తాం

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పర్యటించి అక్కడి ఏర్పాట్లను జోనల్ కమిషనర్ మమత తో కలిసి పరిశీలించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రతి కేంద్రంలో ప్రజలకు అవసరాలకు అనుగుణంగా దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేసిన కేంద్రాల ఇంచార్జ్ అధికారులు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని, ప్రతి కేంద్రం లో కాంగ్రెస్ కార్యకర్త పర్యవేక్షించాలి..శశిగుడా వార్డ్ కార్యాలయం, పీజేఆర్ నగర్,ద్వారక నగర్,వెంకటేశ్వర నగర్, ఆర్.పి కాలనీ,అల్విన్ కాలనీ/వివేకానంద నగర్ డివిజన్ నడిగడ్డ తండా,మియపూర్ డివిజన్.లిప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తా మని, ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని,ప్రజా పాలనకు నిదర్శనమే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ విధానం అని అన్నారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడాలో వార్డ్ కార్యాలయం,పీజేఆర్ నగర్ నందు ఏరాటు చేసిన కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంలో ప్రజలకి తెలియజేస్తుంది ఏంటంటే,బయట ఉన్న అపోహలను నమ్మవద్దని, దరఖాస్తు ఫారం లు పుష్పలంగా సెంటర్ ల వద్ద అందుబాటులో ఉంచడం జరుగుతుందని,ప్రజలు నేరుగా సెంటర్ ల వద్దకు వచ్చి అప్లికేషన్స్ ఫారం లు తీసుకోవచ్చు అని,ఫారం ఫిల్ చేయడానికి ఎలాంటి సందేహాలు ఉన్న అధి కారుల సహాయం తీస్కొని ఫారం ఫిల్ చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రజాపాలన కార్యక్రమం నేటి నుంచి జనవరి 6 వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందించే విధం గా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు.ప్రజల నుంచి మహాలక్ష్మి,అభయ హస్తం,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,గృహజ్యోతి,చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, రాజకీ యాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని,అర్హులైన లబ్ధిదారులందరు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

అపరిచిత వ్యక్తులపట్ల మహిళలు బాలికలు అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

నెక్కొండ మండలంలోని పనికర గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభకు వచ్చిన గ్రామ ప్రజలకు ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలన గురించి ఎఫ్.ఎం.ఎం. సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ కరపత్రాల పంపిణీతో అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ, బాలల అక్రమ రవాణా గురించి గ్రామ ప్రజలు అవగాహన కలిగి, దాని నిర్మూలన కొరకు పాటు పడాలని కోరారు. ఈ అక్రమ రవాణాకు ఎక్కువగా మహిళలు, ఆడపిల్లలే బలి అవుతున్నారని తెలిపారు. అపరిచిత వ్యక్తులు గ్రామాలలో సంచరించి నప్పుడు వారు చెప్పే ఆకర్షణీయమైన మాయ మాటల వలలో పడకుండా వారు చూపే ప్రలోభాలకు గురి కాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అక్రమ రవాణాకి దారి తీసే కారణాలు వివరిస్తూ సినిమాలలో అవకాశాలు, ప్రేమ పేరిట మోసం చేసి వంచించడం, మంచి ఉద్యోగం-ఉపాధి అవకాశాలు, విలాసవంతమైన జీవితం, పట్టణాలలో పని కల్పిస్తామని చెప్పడం, పేదరికం ప్రధాన కారణాలని

వివరించారు.ఎవరైనా అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల ఏ మాత్రం అనుమానం కలిగినా వెంటనే మహిళలు, పెద్దలు పోలీస్-100కు, అలాగే ఆడపిల్లలు, బాలలు అయితే చైల్డ్ హెల్ప్ లైన్-1098 టోల్ ఫ్రీ నంబర్స్ కి కాల్ చేసి సహాయం తీసుకొని రక్షణ పొందాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామీణ ప్రజలు పాల్గొన్నారు.

జెఎన్‌టియూ యూనివర్సిటీలో యాంటీ ర్యాగింగ్ డే ర్యాలీ

ర్యాలీ ని ప్రారంబించిన కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ కుమార్ రెడ్డి....

ర్యాంగిగ్ చేయడం, చేయాలి అన్న ఆలోచన రావడం పెద్ద నేరం....ప్రిన్సిపాల్ డాక్టర్ కే.విజయ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జె ఎన్ టి యూ కాలేజీ లో కొత్త గా చేరే విద్యార్థులల్లో ధైర్యం నింపడం కోసం యూనివర్సిటీ క్యాంపస్ లో కాలేజీ లోని అన్ని డిపార్ట్మెంట్ ల విద్యార్థి విద్యార్థుల చేత యాంటీ ర్యాగింగ్ డే ర్యాలీ క్యాంపస్ లో, ర్యాలీ ని ప్రారంభం చేస్తూ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ కుమార్ రెడ్డి విద్యార్థులకు మంచి సందేశం ఇచ్చారు.ర్యాంగిగ్ చేయడం, చేయాలి అన్న ఆలోచన రావడం పెద్ద నేరం అన్నారు.ర్యాగింగ్ చేయడం వల్ల కొత్త గా కాలేజీ లో ఎన్నో ఆశలతో చదువు కోసం వచ్చే పలు ప్రాంతాల విద్యార్థులు వారి తల్లీ దండ్రులు లు కుటుంబానికి దూరం గా ఉండి మంచి చదువు కోసం ఇక్కడ కీ వస్తారు.వారిని మాటలతో వేదించడం మంచి ది కాదు అన్నారు.ఆలా కొత్త గా చేరిన విద్యార్థులు ర్యాగింగ్ చేసిన ట్టు అధికారులు దృష్టిలో కీ వచ్చింది అన్న ర్యాగింగ్ చేసిన వారిని పోలీస్ కేసు నమోదు చేయడం, కాలేజీ నుండి శాశ్వతం గా వారి అడ్మిషన్ రద్దు చేసి,వారు ఎక్కడ కూడా చదువు కొనసాగకుండా చట్టాలు ఉన్నాయి. విద్యార్థులు ఆవిషయం ఎప్పుడు మరువకూడదు అన్నారు మీ జీవితాన్ని సంతోషం గా ఉత్తమం గా మంచి విద్యార్థులు గా మీ ప్రతిభను చూపి చదువు లో ఆటల్లో, అనేక పోటీ పరీక్షలల్లో పాల్గొని మంచి భవిష్యత్తు పునాది వేసుకో వాలి తప్పు ఇలా ర్యాగింగ్ చేసి కొత్త విద్యార్థులు ను భయానికి ఆందోళన కు గురి చేయడం మంచి విద్యార్థుల లక్షణం కాదు అన్నారు.జె ఎన్ టి యూ లో సిటు దొరికింది అంటేనే మీరు చాలా అదృష్టవంతులు ప్రతి భావంతు లు కాబట్టి జె ఎన్ టి యూ మీకు చదువు కునే అనవకాశం ఇచ్చింది...

గడపగడపకు ప్రజాపాలన దరఖాస్తుల పంపిణీ

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో భాగంగా శుక్రవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో అంగన్వాడీలు, ఆశాకార్యకర్తలు, మహిళా పొదుపు సంఘాల వివోలు, సిఎలు గడపగడపకు తిరుగుతూ ప్రజా పాలన దరఖాస్తు ఫారాలను గ్రామ ప్రజలకు, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజా పాలన దరఖాస్తు పారాలను ప్రతి కుటుంబానికి అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బేతి మాధవి, ఆరోగ్య కార్యకర్త కంచర్ల సువర్ణ, మహిళా సంఘం సిఎ రమ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 30-12-2023

లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను సాధించే దిశగా సోషల్ మీడియా టీం పనిచేయాలి

జాజిరెడ్డిగూడెం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంట జయంత్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా స్టేట్ కమిటీ గాంధీభవన్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి ఆధ్వర్యంలో నియోజక వర్గ వివిధ మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను సాధించే దిశగా సోషల్ మీడియా టీం పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జాజిరెడ్డిగూడెం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంట జయంత్, నాగారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్,శాలిగౌరారం మండల కోఆర్డినేటర్ అన్నేబోయిన అనిల్, మోత్కూర్ మండల కోఆర్డినేటర్ బందెల రవి, తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ కొత్తపల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను ప్రజలందరూ సద్వినియోగించుకోవాలి

ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి జాజిరెడ్డిగూడెం మండల ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర లింగరాజు ఎంపీటీ సందీప్ కుమార్,ఏఈ అశోక్, డిటి మహేష్,కార్యదర్శి నవీన్ రెడ్డి, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెం దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు

బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెండే సురేష్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మెండే సురేష్ ఇంటిపై కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌర్జన్యంగా దాడి చేసి అకారణంగా సురేష్ పై భార్య పిల్లల పైన కూడా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జాజిరెడ్డిగూడెం మండల జెడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సురేష్‌ను శుక్రవారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధాకరమైన విషయం ఏమిటంటే సురేష్ ఒక పేద వర్గానికి చెందిన నాయకుడని కూడా చూడకుండా అకారణంగా దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. గత పది సంవత్సరాలుగా ఈ జిల్లాలో గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మంత్రిగా గాదరి కిశోర్ కుమార్ శాసనసభ్యులుగా ఉన్న ఎప్పుడు కూడా దౌర్జన్యాలకు తావు లేకుండా ఘర్షణలకు తావు లేకుండా పరిపాలించా మన్నారు. కానీ అకారణంగా ఇటువంటి దాడులకు దిగడం పట్ల మా పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాను. కాంగ్రెస్ మిత్రులు కూడా ఆలోచన చెయ్యాలి గత పది సంవత్సరాలలో మేము ఏ నాడూ కూడా ఇటువంటి దాడులను ప్రోత్సహించలేదన్నారు. సురేష్ పై దాడి చేసిన నిన్ను నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారన్నారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో 10 ఎంపీ సీట్లు బిజెపి వే

భారతదేశంలో నరేంద్ర మోడీ ఇమేజ్ ముందు ఏ రాజకీయ పార్టీ ఏ కూటమి పోటీ కావు.

మరోమారు కేంద్రంలో అధికారంలో వచ్చేది నరేంద్ర మోడీ కూటమి ఏ

బిజెపి మాజీ ఎంఎల్ సి రామచంద్రరావు.



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగి పోవాలని దిశా నిర్దేషాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేశారని, అందుకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ ప్రతి అంశాన్ని పరికణాలలోకి తీసుకొని ప్రజలతో మమేకమై కృషి చేయాలని బిజెపి మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ న్యాయవాది ఎం రాంచందర్ రావు అన్నారు. విజన్ భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ 2014 ను రూపొందించుకుందాం, ప్రగతి పగదం పయనిద్దాం అన్న నినాదంతో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మేధావులు, విద్యావంతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థికంగా ఐదవ స్థానంలో ఎదిగిందని ఆయన అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కి దేశవ్యాప్తంగా ప్రజల్లో నెలకొని ఉన్న ఆదరణ ఎదుర్కొనే స్థితిలో లేరని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ పార్టీలు, వారు కట్టిన కూటములు అధికారంలో వచ్చే స్థితిలో లేరని, మరోమారు నరేంద్ర మోడీ నాయకత్వన మూడోసారి భారతీయ జనతా పార్టీ అధికారం రావడం ఖాయమని శ్యాంసుందర్రావు దీమా వ్యక్తపరిచారు. భారతదేశ సంక్షేమం కోసం, దేశ సమగ్రా అభివృద్ధి కోసం, సురక్షితంగా సురక్షితంగా ప్రజలు జీవించేందుకు గాను తెలంగాణలో భారతీయ జనతా పార్టీ 10 ఎంపి స్థానాలను గెలుచుకొని దేశ ప్రధానికి బహుమతికగా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లో తీసుకెళ్లి అనంతరంవారి అభిమానాన్ని పార్టీ క్యాడర్ పాజిటివ్ గా మలుచుకోనీ ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు. పార్లమెంట్ ఎన్నికల నాటివరకు కేంద్ర నాయకులు రాష్ట్రానికి వస్తారని వారు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ మేధావుల సభకు అధ్యక్షత వహించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ, భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లో ఏడు నియోజకవర్గాలు ఉన్నాయని, అవి నేటి వరకు ప్రజలు అనుకున్న తరహాలో అభివృద్ధి చెందాలేదని ఆయన అభిప్రాయ పడ్డారు. అనేక సమస్యలతో సతమత్మా తన భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌ను, నిజం 2024 అన్న నినాదంతో ప్రణాళిక అబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో ఈ ప్రాంతంలోని విద్యావేత్తలు, అనుభవజ్ఞులు, మేధావులకు ఆహ్వానించారు. పాల్ భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ అభివృద్ధి చెందేందుకు మనకేం కావాలో, మన ప్రాంతానికి మనమే అభివృద్ధి పరుచుకునేందుకు కావలసిన బనరులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అన్వేషించుకుందాం, దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల సహాయ సహకారాలతో అభివృద్ధి పరుచుకుందాం అన్న నినాదంతో చర్చావేదికను ప్రారంభించారు. ఈ సమావేశానికి హాజరైన మేధావులు విద్యావేత్తలు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ విద్య వైద్యం రవాణా రంగాలలో అభివృద్ధి చెందాల్సి ఉందని భువనగిరి సెగ్మెంట్ డెవలప్మెంట్ ఫోరం వ్యవస్థాపకులు మెరుగు మధు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం, రమణారంగం రాజకీయ నాయకులు అనుసరిస్తున్న విధానాల వల్ల వివక్షతకు గురైందని అభిప్రాయ పడ్డారు. ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఒక సెంట్రల్ యూనివర్సిటీ అవసరం ఉందని, నుండి వెళ్లే ప్రతి రైలు భువనగిరి రైల్వే స్టేషన్ లో ఆపడంతో ప్రజలకు ప్రయాణ వ్యవస్థ సులభతరం అవుతుందని అన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రి తో పాటు భువనగిరి ఏరియా ఆసుపత్రిలో అత్యవసర చికిత్స విభాగాన్ని ఏర్పాటు చేయాలని, కరుణ మహమ్మరి పుంజుకుంటున్న తరుణాన భువనగిరి ఏరియా ఆసుపత్రిలో ఇన్సెంటివ్ కేర్ (ఇ సి యూ) యూనిట్లను ఏర్పాటు చేసేందుకు నాయకులు కృషి చేయాలని కోరారు. శ్యాంసుందర్రావు మాట్లాడుతూ విద్యావేత్తలు మేధావులు రాజకీయ అనుభగ్యులు వెలువరించిన సూచనలు మేరకు మార్చే జనతా పార్టీ ప్రజలతో మమేకమై దశాబ్దల కాలం నాటి నుండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ముఖ్యంగా మూసి నది ప్రక్షాళన కోసం నడుము కట్టాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ ప్రాంతంలో అనేక ప్రాంతాలలో దేవాలయాలు, ఆసియాలోనే పేరు ప్రఖ్యాతలుగాంచిన భువనగిరి ఏకశిలా కొండ, కొలనుపాక దేవాలయాన్ని అభివృద్ధి పరిస్తే ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి చెందుతుందని శ్యాంసుంద ర్రావు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నెలకొని ఉన్న సమస్యలన్నిటిని క్రోడీకరించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహకారాలతో కార్యచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకుని ఉద్యమిస్తామని బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు, పి శ్యాంసుంద ర్రావు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా పార్టీ నాయకులు నార్ల నర్సింగరావు, పార్టీ అధ్యక్షులు, న్యాయవాదులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వక్తలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పవన్‌కు అడ్రస్ ఉండదు

- **పక్క రాష్ట్రంలో శాశ్వత నివాసం**
- **మోసాలు చేసేవారికి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు**
- **పవన్ కల్యాణ్ పై జగన్ ఘాటు విమర్శలు**

అమరావతి,డిసెంబర్29 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భీమవరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అరాచక శక్తులకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. దత్తపుత్రుడు పక్క రాష్ట్రంలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నాడన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పవన్ కల్యాణ్ అడ్రస్ ఉండదన్నారు. చంద్రబాబు సీఎం అయితే చాలు అని అవే వేలకోట్లు రూపాయలని భావిస్తున్నారన్నారు. అసలు పొత్తులో ఎన్ని సీట్లు ఇచ్చినా అసలు సీట్లు ఇవ్వకపోయినా ఒప్పుకుంటాడన్నారు. మోసాలు చేస్తూ ప్రజలను దోచుకునేవారికి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అని పవన్ కళ్యాణ్‌పై ధ్వజమెత్తారు. ప్రజలు కోసం త్యాగాలు చేసే నాయకులు ఉంటారు. అయితే ఈ దత్తపుత్రుడు ప్యాకేజీల కోసం తనను నమ్మకున్న వారిని త్యాగం చేసే రాజు పవన్ కల్యాణ్ అని పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఆడవాళ్లను ఆట వస్తువులుగా చూస్తూ పెళ్లి అనే పవిత్ర వ్యవస్థను నాశనం చేసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని జగన్ విమర్శించారు. నాలుగేళ్లకొసారి పెళ్లి చేసుకోవడం తిరిగి వారికి విడాకులు ఇవ్వడం మళ్ళీ మరొకర్ని పెళ్ళి చేసుకోవడం అలవాటుగా మారిందన్నారు. కార్లను మార్చినంతా సులభంగా భార్యలను మార్చుతున్నా పవన్ కల్యాణ్ ఈ రాష్ట్రాన్ని సక్రమంగా పరిపాలిస్తారన్న నమ్మకం లేదన్నారు. ఇలాంటివారిని మనం నాయకులగా ఎన్నుకుంటే రాష్ట్రంలో ఆడపిల్లలు పరిస్థితి దారుణంగా ఉంటుందని విమర్శించారు. సమాజంలో ఇటువంటి వ్యక్తులను ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు అయితే భావితరాలు వారు వారిని స్ఫూర్తిగా తీసుకుంటే నేటి సంప్రదాయం కుటుంబం వ్యవస్థ నాశనం అవుతుందన్నారు. ప్యాకేజీలు కోసం తమ పార్టీ కార్యకర్తలను తాకట్టు పెడుతున్న ఈ దత్తపుత్రుడు రాజకీయాలు చేయడానికి అర్హత లేదన్నారు. నాయకత్వం, విశ్వసనీయత లేని వారిని ఎన్నుకుంటే ప్రజలకు మంచి జరగదు అని సీఎం జగన్ పేర్కొన్నారు.

జగనన్న విద్యా దీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్‌లో భాగంగా 23-2024 విద్యా సంవత్సరంలో జూలై-సెప్టెంబర్ త్రైమాసికానికి అర్హులైన 8,09,093 మంది విద్యార్థులకు రూ.584 కోట్లు రూపాయలను పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగిన కార్యక్రమంలొ సీఎం జగన్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

గతంలో అంగన్వాడీల 10 డిమాండ్లను అంగీకరించాం

ప్రతీసారి అంగీకరించలేం: మంత్రి బొత్స

అమరావతి,డిసెంబర్29 : ఆంధ్రప్రదేశ్ లో అంగన్వాడీల నిరసనలు కొనసాగుతున్నాయి. సమ్మె సైరన్ మోగించి వారం గడిచింది. గతంలో ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరిపారు అంగన్వాడీ సంఘాలు. అవి సత్ఫలితాలు ఇవ్వలేదు. దీంతో సమ్మె ఉధృతం చేస్తామని, ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు అంగన్వాడీ కార్యకర్తలు. ఇదిలా ఉంటే అంగన్వాడీల నిరసనలపై మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం జీతాలు పెంచిన ప్రతి సారీ తమ ప్రభుత్వం పెంచుతుందని ఎప్పుడూ చెప్పలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ జగన్ సర్కార్ కొలువుదీరిన వెంటనే రూ. 1000 పెంచుతామని హామీ ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రూ. 10 వేలు ఇచ్చే వారికి రూ. 11 వేలు ఇస్తున్నట్లు వివరించారు. గతంలో జరిగిన సమావేశాల్లో అంగన్వాడీల 10 డిమాండ్లను అంగీకరించామని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో జీతాలు పెంచే విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తోందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవాలని సూచించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తొలిరోజు నుంచి మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని అమలు చేశామన్నారు. టీడీపీ నాయకులు అచ్చెన్నాయుడు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలను నియమించినా తమ పార్టీకి ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పార్టీ తమ అభ్యర్థులను మార్పులు, చేర్పులు చేస్తూ ముందుక సాగుతుందని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, సమీకరణాల దృష్ట్యా ఇది సర్వసాధారణమన్నారు.

రెడ్ బుక్ అంశంపై స్పందించిన న్యాయస్థానం

నారా లోకేష్‌కు నోటీసులు జారీ

అమరావతి,డిసెంబర్29 : రెడ్ బుక్ అంశంపై సీఐడీ అధికారులు తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్?కు నోటీసులు ఇచ్చారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టిన రోజు నుంచి అధికారులు తమను ఇబ్బంది పెడుతున్నారని అరోపించారు. అడుగడుగునా తనకు అడ్డు తగులుతున్నారని నిరసనలు కూడా చేశారు. ఈ క్రమంలోనే రెడ్ బుక్ అంశం తెరపైకి వచ్చింది. తనను అడ్డుకున్న అధికారులు, నాయకుల పేర్లను రెడ్ బుక్ లో రాసుకున్నట్లు తెలిపారు లోకేష్. తమ పార్టీ వాళ్లను ఇబ్బంది పెట్టి, అసౌకర్యానికి గురి చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుంటానని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వం తమపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. దీనిపై గతంలో కొందరు అధికారులు నారా లోకేష్?పై కంప్లైంట్ చేశారు. రెడ్ బుక్ పేరుతో నారా లోకేష్ తమను బెదిరిస్తున్నారని ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కోర్టు సూచనల మేరకు సీఐడీ అధికారులు లోకేష్?కు శుక్రవారం వాట్సప్?లో నోటీసులు పంపించారు. నోటీసులు అందుకున్నట్లు సీఐడీ అధికారులకు లోకేష్ సమాధానం కూడా ఇచ్చా రు. ఈ కేసు విచారణ జనవరి 9కి వాయిదా వేసింది ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం. యువగళంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టిన నారా లోకేష్ కు కొందరు అధికారులు అడ్డు తగిలారనివారందరిపై తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులపై బెదిరింపులకు పాల్పడినందుకు సీఐడీ అధికారులు నారా లోకేష్ కు నోటీసులు అందజేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 30-12-2023

అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

ఉదయం తెల్లవారుజామున బీబీనగర్ మండలం జంపల్లి గ్రామం, చందు నాయక్ తండాకు చెందిన దేవసోత్ శ్రీకాంత్ తండ్రి నర్సింహ అను వ్యక్తీ అదే తండాకు చెందిన రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్న దెవసోత్ రెడ్యా ఆదేశానుసారం వారి యొక్క బొలెరో ట్రాలీ వెహికల్ తీసుకొని వర్ధమానుకోట గ్రామం వచ్చి గ్రామంలో కిరాయి ఇంటిలో నిలువ చేసినటువంటి సుమారు 33 క్వింటాల రేషన్ బియ్యంను తన బండిలో వేసుకొని తిరిగి బీబీనగర్ వైపు వెళు తుండగా వర్ధమానుకోట గ్రామ శివారులో వెళ్లేసరికి ముందస్తు సమాచారం ప్రకారం నాగారం ఎస్ఐ, సిబ్బంది గుండగాని ఎల్లయ్య, వీరు నాయక్ తో కలిసి వెళ్లి అక్రమంగా బియ్యం రవాణా చేయుచున్న బొలెరో బండిని రేషన్ బియ్యంను పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని నాగారం ఎస్సై ఎర్ర సైదులు గౌడ్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన

ఎమ్మెల్యే మందుల సామేలు

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరవ చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడానికి ప్రభుత్వం ప్రజా పాలనను చేపట్టిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు తనను 51వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారని, తాను నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క పేదోడికైన ఇళ్లు ఇచ్చిందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో బొందలగడ్డలు, స్మశాన వాటికలు తప్ప పేదలకు ఇండ్లు ఇవ్వలేదన్నారు. కొట్లాడి సాధించు కున్న తెలంగాణ రాష్ట్రంలో కొంత మందికే లబ్ధి జరిగిందన్నారు. తెలంగాణలో ఎన్నికల కంటే ముందే హైదరాబాద్‌లో జరిగిన సభలో సోనియా గాంధీ ఆరు గ్యారంటీలను ప్రకటించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలరోజుల లోపే 6 గ్యారంటీలలో ముందుగా మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేసిందన్నారు. ప్రజలు ప్రజాపాలనకు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటగా ప్రజా పాలనలో సీఎం రేంత్‌రెడ్డి ప్రతిజ్ఞ సందేశం పత్రాన్ని గ్రామసభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ, డీఆర్‌డీవో కిరణ్‌కుమార్, పీఆర్ఈఈ, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో గాలి శోభారాణి, పీఆర్ డీఈఈ కొండయ్య, ఎంపీపీ కూరం మణివెంకన్న, సర్పంచ్ చిప్పలపల్లి స్వప్న, ఉప సర్పంచ్ కన్నబోయిన బద్రి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ చందన, విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్, డీటీ షాహిన్‌బేగం, ఏఈవో సాయిరాజ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, భయ్యం వెంకన్న జాజుల వీరయ్య, పాశం యాదవరెడ్డి, పానుగంటి నర్సింహ్మారెడ్డి, ఎల్మకంటి సోమన్న, తోట జయమ్మ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కూలీలకు తీవ్ర గాయాలు

క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

ఆటోను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో 10 మంది తీవ్రంగా గాయ పడిన ఘటన శుక్రవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన 9 మంది కూలీలు ఇల్లంద నుంచి అంబేద్కర్ నగర్ కు ఆటోలో వెళ్తుం డగా అంబేద్కర్ నగర్ గ్రామ శివారు మూల మలుపు వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ సహా 10 మంది గాయపడ్డారు. అక్కడే ఉన్న ఇతర గ్రామస్థులు 108కు సమాచారమిచ్చి వర్ధన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వారిని వరం గల్ ఎంజీఎంకు తరలించారు. క్షతగాత్రులు నీలం అంజమ్మ, పిట్టల యాదమ్మ, నీలం కోమల, సుంకరి విజయ, కొలిపాక మంజుల, మట్టపెల్లి సురేష్, మట్టపల్లి రజిత, ఊగ కళ్యాణి, సుంకరి శిరీష, మట్టపల్లి సంధ్య అందరూ ఒకే గ్రామానికి చెందినవారు కావడంతో గ్రామంలో ఆందోళనకర వాతావ రణం చోటుచేసుకుంది. బస్సు డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తగా బస్సు నడపడం వల్లే ప్రమాదం జరిగిందని బాధితులు ఆరోపించారు. క్షతగాత్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉంటే, ప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు, వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్ లు క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు సూచనలతో ప్రమాదస్థల పరిసరాలలో ప్రమాదకరంగా ఉన్న చెట్ల పొదలను, పాతబావిని, లోతైన గుంతలను వర్ధన్నపేట ఎసిపి రఘుచందర్, సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ పూడ్చించారు.

సింగరేణిలో ఏఐటీయూసీ గెలుపు,కార్మికుల గెలుపు..

కార్మికుల రాజ్యం ద్వారానే పేద ప్రజల కష్టాలు తీరుతాయి...

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సింగరేణిలో జరిగిన కార్మిక సంఘ ఎన్నికల్లో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని భారీ మెజారిటీతో ఏఐటీయూసీ ని గెలిపిం చి రాష్ట్ర గుర్తింపు సంఘంగా నిలబెట్టారని, ఈ విజయం కార్మికుల విజయం అని నేడు జగత్గిరి గుట్ట , షాపూర్ నగర్లో ఏఐటీయూసీ అనుబంధ సంఘాలైనా భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలి సంఘం ఆధ్వర్యంలో బాణసంచాలను కాల్చి విజయోత్సవ సంబురాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు స్వామి, హరినాథ్, శ్రీనివాస్ లు నాయకత్వం వహించగా ఉమా మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై జగత్గిరి గుట్ట లో ఏఐటీయూసీ జండా ఎగురవేసి మాట్లాడటం జరిగింది. ప్రపంచంలో ని మెజారిటీ ప్రజలంతా ఏదో ఒక పనిచేసే కార్మికులే నని కానీ కొంతమంది కార్పొరేట్, భూస్వాములు రాజకీయం చేస్తూ ప్రభుత్వాలను తమ చేతుల్లో ఉంచి సంపదను,శ్రమను దోచుకుంటుంటే, కార్మికులను పేదవారిగా ఉంచే ప్రయత్నం చేస్తున్న సందర్భం లో, కార్మికుల రాజ్యం ద్వారానే పేద ప్రజల కష్టాలు తీరుతా యని అదే నినాదంతో దేశంలో ఏర్పడిన మొట్టమొదటి సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. కార్మికుల హక్కులను కాపాడేది ఏకైక సంఘం ఏఐటీయూసీ అని కార్మికుల కోసం ఎన్నో పోరాటాలను చేసిన చరిత్ర ఉందని అన్నారు.ప్రజలు చైతన్య వంతులు అయ్యారని అందుకే ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని దానికి నిదర్శనం ఈ ఎన్నికల్లో ఏఐటీయూసీ ని గెలిపించడమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాములు,సీపీఐ మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, కె.వెంకటేష్, ఏఐటీయూసీ నాయకులు సుంకిరెడ్డి, రవి, ముసలెయ్య, యాదగిరి, నర్సింహారెడ్డి, ఆశయ్య, సోమయ్య, మల్లమ్మ,సోమక్క, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన తోపుడు బండ్ల వ్యాపారాలు

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.. మున్నాళ్ళ ముచ్చటగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు కొనసాగించే హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారిపై కొందరు రోడ్డుపైనే తోపుడు బండ్లు నిలిపి యదేచ్ఛగా తమ వ్యాపారాలు కొనసాగిస్తూ వాహనదారులకు బాటసారులకు తీవ్ర ఇబ్బందులు కలుగ చేస్తున్నారు.వాహనాల రాకపోకలు సాఫీగా కొనసాగేందుకు కొనసాగుతున్న విజయవాడ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు నత్త నడకతో పోటీ పడుతున్నాయి.ఈ క్రమంలో హయత్ నగర్ నుండి ఎల్బీనగర్ వైపు హైకోర్టు కాలనీ వరకు రోడ్డు వెడల్పు పనుల కారణంగా ట్రాఫిక్ ను డైవర్ట్ చేయడంతో ట్రాఫిక్ జామ్ తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఇదిలా ఉండగా భాగ్యలత నుండి హయత్ నగర్ హైవే బావర్చి వరకు రోడ్డు ప్రక్కన కొందరు చిరు వ్యాపారులు తోపుడుబండ్లతో రోడ్డుపైనే వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో తోపుడు బండ్ల వద్ద కొనుగోలుకు వచ్చే వారు సైతం రోడ్డు పైనే తమ వాహనాలు నిలిపి కొనుగోలు చేస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో ప్రక్క విజయవాడ జాతీయ రహదారికి ఆనుకొని కుంట్లూరు వైపు వెళ్లే రోడ్డులో నిత్యం వందలాది మంది వాహన దారులు బాటసారులు కుంట్లూరు, బాచారం తో పాటుగా సమీప గ్రామాల నుండి హయత్ నగర్ మీదుగా తమ వ్యాపారాలు ఉద్యోగాలు ఇతర పనుల నిమిత్తం రాకపోకలు కొనసాగిస్తారు.రోడ్డు ప్రక్కనే కొందరు తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అసలే ఇరుకైన ఈ రోడ్డులో సాయంత్రం అయిందంటే పూర్తిగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. గతంలోనూ ఈ రోడ్డు ప్రక్కన అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్న వారి డబ్బాలను జిహెచ్ఎంసి అధికారులు తొలగించడం జరిగింది. కొద్ది రోజులు ఈ రోడ్డులో రాకపోకలు సజావుగా సాగిన చాప కింద నీరులా మళ్లీ రోడ్డు ప్రక్కన తోపుడు బండ్లు ప్రత్యక్షమై తిష్ట వేస్తున్నాయి.వచ్చే సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవులకు హైదరాబాదు నగరం నుండి తమ స్వగ్రామాలకు వేలాదిమంది వెళ్లడం జరుగుతుంది. ట్రాఫిక్ సమస్య ఇప్పుడే ఇలా ఉంటే సంక్రాంతి పండుగ ముందు మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల పైన తిష్ట వేసిన తోపుడుబండ్లను తొలగించి ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ మార్గంలో నిత్యం రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేడు వర్ధమానుకోట గ్రామానికి ఎమ్మెల్యే రాక

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మాట్లాడు తూ నాగారం మండలం వర్ధమనుకోట గ్రామం గ్రామంలో 30న ఉదయం 11:00 గంటలకు ప్రజా పాలన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామెల్ హాజరవుతున్నారన్నారు. నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ లు సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ఐ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు సేవాదల్ నాయకులు సోషల్ మీడియా కో ఆర్డినేట ర్లు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

వివేకనంద నగర్ కాలనీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో 32వ వార్షకోత్సవ పూజలు..

అరుణ్ గురు స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు : వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి వివేకనంద నగర్ కాలనీ లో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి దేవస్థానంలో 32వ వార్షకోత్సవ పూజా కార్యక్రమాలు అరుణ్ గురు స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. కావున మీడియా మిత్రులు మీ కుటుంబ సభ్యులతో కలిసి పూజ కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, హరిహర పుత్రుని కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాము. పూజ కార్యక్రమ వివరాలు శనివారంఉదయం 9 గంటలకు108 కలశములతో అయ్యప్ప స్వామి కి అభిషేకం సాయంత్రం కూకట్ పల్లి కాలనీ పుర వీధుల్లో ఏనుగు అంబారి ఊరేగింపు మహోత్సవం ఆదివారం 18 కలశములతో మహా పడి పూజా మహా అన్నదాన కార్యక్రమం.. వడ్డేపల్లి రాజేశ్వర్ రావు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూకట్ పల్లి

TIMES OF VARTHA (30-12-23)F_times of varha main (13-2).qxd 12/30/2023 7:00 AM Page 9

నేడు మరోమారు తెరపైకి వెంకీ మూవీ

రవితేజ హీరోగా నటించిన 'వెంకీ' ప్రేక్షకుల్ని ఎంతగా అలరించిందో తెలిసిందే! 2004లో విడుదలై సూపర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం మరోసారి వెండితెరపై సందడి చేయనుంది. శ్రీనువైట్ల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాటలు, డైలాగ్‌లు, బ్యాగ్రౌండ్ స్కోర్ ఇప్పటికీ ఎక్కడో ఓ చోట వింటూనే ఉంటాం. అంతగా పాపులర్ అయిన చిత్రమిది. ఇప్పుడీ కామెడీ థ్రిల్లర్ ఈ నెల 30న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శ్రీను వైట్ల ఓ వీడియో పోస్ట్ చేశారు. 'వెంకీ నాకెంతో ఇష్టమైన సినిమా. నా కెరీర్‌కు ప్రత్యేకమైనది కూడా. 2004లో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించిన ఈ చిత్రం రీ రిలీజ్ కావడం సంతోషంగా ఉంది. ఆ సినిమా ఎప్పుడు గుర్తొచ్చినా నవ్వొస్తుంటుంది. దాని షూటింగ్ అంతా ఎంతో సరదాగా సాగింది. రవితేజ వల్లే సినిమా అంత బాగా వచ్చింది. ఆయన నాపై నమ్మకంతో సినిమా ఓకే చేశారు. యువత ఎదుర్కొనే సవాళ్లు.. వారి భావోద్వేగాలతో తెరకెక్కిన 'వెంకీ' ఎవర్‌గ్రీన్ సినిమా.. అందులో బ్రహ్మానందం, ఎవీఎస్ పోషించిన పాత్రలకు ఎంతో ఆదరణ లభించింది. 2004లో వచ్చిన ఈ చిత్రం రీ రిలీజ్ టికెట్స్ బుకింగ్స్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది. అందరికీ కృతజ్ఞతలు' అని వీడియోలో పేర్కొన్నారు. ప్రస్తుతం రవితేజ 'ఈగల్' చిత్రంలో నటిస్తున్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ కథానాయికలు.

యానిమల్ నుంచి ఎమోషనల్ సాంగ్ విడుదల

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో వచ్చిన తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'యానిమల్'. డిసెంబర్ 01న ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ చిత్రం విడుదలైన రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ఇక ఈ ఏడాది విడుదలైన ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ చిత్రాలలో యానిమల్ కూడా చోటు సంపాదించుకుంది. అయితే ఈ మూవీలోని పాటలు ఎంత బిగ్ హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే ఈ మూవీ నుంచి ఒక్కొక్క సాంగ్ ఫుల్ వీడియోను విడుదల చేస్తున్న చిత్రబృందం తాజాగా మరో ఎమోషనల్ సాంగ్‌ను విడుదల చేసింది. భావేన్ జానే యా నా జానే అంటూ సాగే పాటను మేకర్స్ విడుదల చేశారు. అయితే ఈ పాట థియేటర్ వెర్షన్‌లో విడుదల చేయకపోగా.. తాజాగా చిత్రయూనిట్ సోషల్ మీడియాలో విడుదల చేసింది. అనీల్ కపూర్ మీద అటాక్ జరిగిన అనంతరం ఈ పాట రాగా ఫుల్ ఎమోషనల్‌గా సాగింది. భూపిందర్ బబ్బల్ ఈ పాటను రాయడంతో పాటు పాడగా.. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించాడు.

కొత్త ఎలిమెంట్‌తో ప్లాంట్ మ్యాన్

కొత్త ఎలిమెంట్‌తో ప్లాంట్ మ్యాన్ఇటీవలి కాలంలో కుటుంబ కథా చిత్రాలు, కామెడీ ఎంటర్‌టైనర్స్ కరువై పోయాయి. ఆ లోటును భర్తీ చేస్తూ 'ప్లాంట్ మ్యాన్' అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేసేందుకు వస్తోంది. 'కాలింగ్ బెల్, రాక్షసి' వంటి హర్రర్ మూవీస్‌తో ఆడియన్స్‌ని థ్రిల్ చేసిన డైరెక్టర్ పన్నా రాయల్ ఇప్పుడు నిర్మాతగా డి.ఎం.యూనివర్సల్ స్టూడియోస్ అనే చిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి కొత్త దర్శకులకు అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతో కె.సంతోష్‌బాబును దర్శకుడిగా పరిచయం చేస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాకి పన్నా రాయల్ దర్శకత్వ పర్యవేక్షణ చేశారు. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికెట్ పొందింది. జనవరి 5న ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత పన్నా రాయల్ మాట్లాడుతూ, 'సినిమా చాలా బాగా వచ్చింది. కుటుంబ సమేతంగా చూసి ఎంజారు చేసే విధంగా సినిమా ఉంటుంది. ఇప్పటివరకు ఏ సినిమాలో కనిపించని ఓ కొత్త ఎలిమెంట్ ఈ సినిమాలో ఉంది. అది సినిమా చూస్తేనే తెలుస్తుంది. జనవరి 5న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా విజయం సాధించి, అందరికీ మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను' అని తెలిపారు. చంద్రశేఖర్, సోనాలి పాణిగ్రాహి, అశోక్ వర్ధన్, యాదం రాజు, అప్పారావు, బేబీ ప్రేక్షిత, అక్కం బాలరాజు, చలపతిరావు, తడివేలు, బాలరాజ్, లక్ష్మీకిరణ్, శేఖర్, వీరభద్రం, శ్రీకుమారి, మురళీకృష్ణ, వాణిశ్రీ, బిందు, సరస్వతి, జగపతి నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: పి.ఎస్.మణికర్ణన్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్: వినోద్ యాజమాన్య, సంగీతం: ఆనంద బాలాజీ, ఎడిటింగ్: ఎస్.కె.చలం, మాటలు: సాయికృష్ణ వెలిశెట్టి, పన్నారాయల్, పాటలు: ఈశ్వర్ హేమకాంత్, సింగర్స్: కుమార వాగ్దేవి, రోహిత్ శ్రీనివాసన్.

సెన్సార్ పూర్తి చేసుకున్న హనుమాన్

టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'హనుమాన్' . భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఈ సినిమా రానుంది. ఇందులో జాంబి రెడ్డి కథానాయకుడు తేజ సజ్జా హీరోగా నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్‌తో పాటు ట్రైలర్‌లు హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాయి. ఇదిలావుంటే.. తాజాగా ఈ మూవీ నుంచి సెన్సార్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.హనుమాన్ చిత్రం తాజాగా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు యూ సర్టిఫికేట్ ఇచ్చింది. ఇక ఈ సినిమా నిడివి 2 గంటల 30 నిమిషాలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా చూడటానికి 1.5 లక్షలకు పైగా అభిమానులు ఆసక్తికరంగా ఉన్నట్లు బుక్ మై షోలో వెల్లడించారు.

ఏప్రిల్ 1న కల్కి ట్రైలర్ విడుదల

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం కల్కి 2898 ఏడీ మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని 2024లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. రిలీజ్ డేట్‌పై రానున్నరోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది నాగ్ అశ్విన్ టీం. కాగా ఐఐటీ బాంబే 23 కాన్వొకేషన్ హాల్‌లో నాగ్ అశ్విన్ చిట్ చాట్‌లో పాల్గొన్నాడు. ఈ సెషన్‌లో పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చాడు. ఈవెంట్‌లో ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కల్కి ట్రైలర్ వచ్చేది ఎప్పుడో క్లారిటీ ఇచ్చేశాడు. ఈ మూవీ ట్రైలర్‌ను 2024 ఏప్రిల్ 1న విడుదల చేయనున్నట్టు చెప్పాడు. అంటే ఇవాళ్టి నుంచి 93 రోజులన్నమాట. ఇంకేంటి మరి మరో మూడు నెలలు ఆగితే ట్రైలర్ రాబోతుందన్నమాట. కల్కి 2898 ఏడీలో బాలీవుడ్ స్టార్ యాక్టర్లు దీపికా పదుకొనే , దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, లజెండరీ యాక్టర్ కమల్ హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మేకర్స్ లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ (యూనిఫార్మ్‌డ్ విలన్ ఆర్మీ) కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో క్యూరియాసిటీని అమాంతం పెంచేస్తుంది. ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ సుమారు 500 కోట్లకుపైగా బ్జడెట్‌తో తెరకెక్కిస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, గ్లింప్స్ వీడియో నెట్టింట వ్యూస్ పంట పండిస్తున్నాయి. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. నెట్‌ఫ్లిక్స్ సీఈవో టెడ్‌సారండోస్ హీరో ప్రభాస్ అండ్ టీంతో కలిసి దిగిన సెల్ఫీని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. . కల్కి 2898 ఏడీ హాలీవుడ్ సినిమాలకు ఏ మాత్రం తగ్గకుండా హై టెక్నికల్ వాల్యూస్‌తో విజువల్స్ చెబుతున్నాయి.

హన్సిక..105 మినిట్స్

బబ్లీ బ్యూటీ హన్సిక ప్రధాన పాత్రలో స్కిన్ మాఫియా కథాంశంతో వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ 'మై నేమ్ ఈజ్ శృతి'. ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి విజయాన్నే అందుకుంది. ఆ సినిమా సక్సెస్ తర్వాత మళ్లీ మరో వైవిధ్యభరిత సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు హన్సిక రెడీ అవుతోంది. ఆమె హీరోయిన్‌గా రాజు దుస్స దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా '105 మినిట్స్' . తాజాగా ఈ మూవీ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. రుద్రాంశ్ సెల్యులాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ చిత్రానికి బొమ్మ కె శివ నిర్మాత. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సింగిల్ షాట్ సింగిల్ క్యారెక్టర్ మూవీగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మోషన్ పోస్టర్‌లో రక్తపు గాయాలతో కుర్చీలో కూర్చున్న హన్సిక ఒక ఇంటెన్సి÷డ్ లుక్‌తో కనిపిస్తోంది. ఈ మోషన్ పోస్టర్‌ను 'మంగళవారం' డైరెక్టర్ అజయ్ భూపతి చేతుల మీదగా చిత్రయూనిట్ విడుదల చేసింది. శ్యాం సియస్ సంగీతాన్ని అందించారు. ఈ మోషన్ పోస్టర్ మూవీపై భారీగా అంచనాలను పెంచేస్తోంది. హన్సిక ఇంతకుముందు ఎన్నడు కనిపించని గెటప్‌లో చాలా కొత్తగా కనిపిస్తోంది. హీరోయిన్ ఓరియంటెడ్ రోల్.. అందులోనూ ఇలాంటి ఒక డిఫరెంట్ రోల్ చేయడం హన్సికకి ఇదే మొదటిసారి. మాంక్ మరియు పనోరమ స్టూడియోస్ సంయుక్తంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్న ఈ సినిమా జనవరి 26న రిపబ్లిక్ డే స్పెషల్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 30-12-2023

ఈ ఏడాది కోహ్లీ లిఖించిన రికార్డులివే..

విరాట్ కోహ్లీ 2019, 2022 మధ్య తన బ్యాడ్ ఫామ్‌తో ఎంతో సతమతమయ్యాడు. తీవ్రంగా విమర్శలు ఎదుర్కొన్నాడు. ఒకప్పుడు విరాట్ కోహ్లీ ప్రతి రెండో-మూడో మ్యాచ్‌లో సెంచరీ చేసేవాడు. కానీ, ఈ మూడేళ్లలో విరాట్ కోహ్లీ బ్యాట్ నుంచి ఏ ఫార్మాట్‌లో ఒక్క సెంచరీ కూడా రాలేదు. అయితే, తీవ్రంగా తన బ్యాడ్‌ఫాంపై శ్రమించిన కోహ్లీ, ఆ తర్వాత మైదానంలో పరుగుల వర్షం కురిపిస్తూ.. దూసుకపోతున్నాడు. ఈ క్రమంలో ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం విరాట్ కోహ్లి 2022 టీ20 ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీ చేయడం ద్వారా ఫామ్‌లోకి తిరిగి వచ్చాడు. ఆ తర్వాత అతను ప్రతి ఫార్మాట్‌లో పరుగులు చేయడం కొనసాగించాడు. 2023 సంవత్సరం విరాట్ కోహ్లీకి చాలా గుర్తుండిపోయే సంవత్సరంగా మారింది. ఈ సంవత్సరం విరాట్ కోహ్లీ ప్రపంచ కప్‌లో 2000 కంటే ఎక్కువ పరుగులు, 8 సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు, అత్యధిక పరుగులతో సహా అనేక ప్రత్యేక రికార్డులను సృష్టించాడు. 2023లో విరాట్ కోహ్లీ సాధించిన రికార్డులు..

2048 పరుగులు చేశాడు.10 సెంచరీలు చేశాడు.8 అర్ధ సెంచరీలు చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక పరుగులు బాదేశాడు. ఐపీఎల్‌లో 639 పరుగులు చేశాడు.ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు (765) సాధించాడు. ఒకే ప్రపంచకప్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన సచిన్ టెండూల్కర్ రికార్డు బద్దలు కొట్టాడు. ప్రపంచకప్ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై వన్డే ఫార్మాట్‌లో 50వ సెంచరీ సాధించిన ప్రపంచంలోనేతొలి ఆటగాడిగా నిలిచాడు. బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేశాడు. అలాగే దక్షిణాఫ్రికాపై 2023 చివరి ఇన్నింగ్స్‌లో 76 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. చివరి వరకు జట్టు కోసం ఒంటరిగా పోరాడాడు.2023లో 2000కు పైగా పరుగులు.. విరాట్ కోహ్లీ 2023లో మొత్తం 36 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ 36 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లి మొత్తం 2048 పరుగులు చేశాడు. ఈ సమయంలో కోహ్లీ సగటు 66.06గా ఉంది. 2023 లో విరాట్ కోహ్లి మొత్తం 8 సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు చేశాడు.

ప్లేయర్ ఆఫ్ ది వరల్డ్..

ఇది కాకుండా, ఐపీఎల్ 2023లో శుభ్‌మన్ గిల్ తర్వాత విరాట్ కోహ్లీ అత్యధికంగా 639 పరుగులు చేశాడు. ప్రపంచ కప్ 2023లో కూడా, విరాట్ కోహ్లీ 11 మ్యాచ్‌ల్లో 95.62 సగటుతో 765 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 6 అర్ధ సెంచరీలు ఉన్నాయి. దీంతో విరాట్ కోహ్లి ప్లేయర్ ఆఫ్ ద వరల్డ్ కప్ టైటిల్ కూడా అందుకున్నాడు.

పాకిస్తాన్ గెలిచే అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకుంది

పెర్త్‌లో జరిగిన ఘోర పరాజయం తర్వాత, పాకిస్తాన్ మెల్‌బోర్న్‌లో గట్టిగానే పోరాడింది. మెల్‌బోర్న్ టెస్టులో పాకిస్థాన్‌కు 311 పరుగుల సవాలును అందించగా, ఆ జట్టు 237 పరుగులకే ఆలౌటైంది. దీంతో పాకిస్థాన్ రెండో టెస్టులో 79 పరుగుల తేడాతో ఓడిపోయి సిరీస్ కూడా చేజార్చుకుంది. కాగా, పాకిస్తాన్ గెలిచే అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకుంది. ఇదంతా ఓ ఎత్తైతే.. ఈ మ్యాచ్ నాలుగో రోజు మహ్మద్ రిజ్వాన్ ఓ విషయంలో నవ్వులపాలయ్యాడు. దీంతో నెజిజన్లు, నీ ఓవర్ యాక్షన్ తగ్గించుకోకపోతే, ఇలానే దోషిగా తేలి, మీ దేశం పరువు పోగడతావంటూ కామెంట్లు చేస్తున్నారు. మెల్‌బోర్న్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో మహ్మద్ రిజ్వాన్ 35 పరుగుల వద్ద ఔటయ్యాడు. అతని వికెట్‌ను పాట్ కమిన్స్ తీశాడు. అయితే, అతని వికెట్‌పై చాలా వివాదం నెలకొంది. వాస్తవానికి, 61వ ఓవర్‌లో, రిజ్వాన్ కమ్మిన్స్ నుంచి షార్ట్ ఆఫ్ గుడ్ లెంగ్త్ బాల్ బౌలింగ్ చేయడానికి ప్రయత్నించాడు. అయితే, బంతి అతని గ్లోవ్స్ పట్టీకి తగిలి వికెట్ కీపర్ అలెక్స్ కారీకి క్యాచ్ ఇచ్చాడు. రిజ్వాన్‌కు ఆన్‌ఫీల్డ్ అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు.అంపైర్ నిర్ణయంపై ఆస్ట్రేలియా ఆటగాళ్లు సంతృప్తి చెందకపోవడంతో వారు సమీక్ష తీసుకున్నారు. ఈ సమయంలో రిజ్వాన్ తన ముంజేతిని తాకినట్లు, బంతి తన బ్యాట్‌లో లేదా గ్లౌస్‌లో ఏ భాగానికి తాకలేదని చెబుతున్నట్లు బుకాయించాడు. కానీ, థర్డ్ అంపైర్ రీప్లే చూడగానే అడ్డంగా దొరికిపోయాడు. బంతి రిజ్వాన్ గ్లోవ్స్ పట్టీని తాకడంతో థర్డ్ అంపైర్ అతడిని ఔట్ చేశాడు. అయితే, రీప్లేలలో ఇది స్పష్టంగా కనిపించినప్పటికీ, పాకిస్థానీ అభిమానులు దీనిని తప్పుగా పిలవడం కనిపించింది. సోషల్ మీడియాలో థర్డ్ అంపైర్‌పై పలు పోస్టులు పెడుతూ.. కామెంట్లు చేస్తున్నారు. రెండో టెస్టులో విజయం సాధించేందుకు ఆస్ట్రేలియా జట్టుకు మంచి అవకాశం లభించింది. అబ్దుల్లా షఫీక్, ఇమామ్ ఉల్ హక్ రూపంలో ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయిన జట్టు ఆ తర్వాత కెప్టెన్ షాన్ మసూద్, బాబర్ అజామ్‌లు బ్యాటింగ్‌కు దిగారు. ముఖ్యంగా ఆస్ట్రేలియా బౌలర్లపై మసూద్ విరుచుకుపడ్డాడు. అతని బ్యాట్ నుంచి 71 బంతుల్లో 60 పరుగులు వచ్చాయి. అయితే, పాట్ కమిన్స్ ఈ భాగస్వామ్యాన్ని విడదీయడంతో, పాకిస్తాన్ బ్యాక్‌ఫుట్‌లోకి వచ్చింది. బాబర్ ఆజం 41 పరుగుల వద్ద హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. 24 పరుగుల వద్ద సౌద్ షకీల్ ఔటయ్యాడు. ఆఘా సల్మాన్ 50 పరుగులతో ఇన్నింగ్స్ ఆడగా, పాకిస్థాన్ చివరి నలుగురు బ్యాట్స్‌మెన్ ఖాతా కూడా తెరవలేకపోయారు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ పాట్ కమిన్స్ 5 వికెట్లు తీసిన ఘనత సాధించాడు. కాగా, మిచెల్ స్టార్క్ రెండో ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు తీసి ఆస్ట్రేలియాకు విజయాన్ని అందించాడు.

తొలి టెస్ట్ ఓటమికి కారణం ఎవరు?

కర్ణుడి చావుకి కారణాలనేకం అన్నట్టు టీమ్ ఇండియా ఘోర పరాజయానికి ఎన్నో కారణాలు కనిపిస్తున్నాయి. సెంచూరియన్ వేదికపై జరిగిన బాక్సింగ్ డే టెస్టులో టీమ్ ఇండియా ఇన్నింగ్ , 32 పరుగుల తేడాతో ఓటమి పాలు కావడాన్ని క్రీడాభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. అయితే ఆ ఇద్దరి వల్ల టెస్ట్ మ్యాచ్ ఓటమి పాలైందని అంటున్నారు. ఇంతకీ వారెవరంటే ఒకరు ప్రసిద్ధ్ కృష్ణ, మరొకరు శార్దూల్ ఠాకూర్ గా చెబుతున్నారు. దీనంతటికి ప్రధాన కారణం కోచ్ రాహుల్ ద్రవిడ్ అని విమర్శిస్తున్నారు. ప్రసిద్ధ్ కర్ణాటక వాడు కావడంతోనే ద్రవిడ్ నెత్తిమీద పెట్టుకుంటున్నాడని విమర్శలు గుప్పిస్తున్నారు. 20 ఓవర్లు వేసి 93 పరుగులిచ్చి ఒక్క వికెట్ మాత్రమే తీసుకున్నాడని చెబుతున్నారు. ఇక శార్దూల్ ఠాకూర్ 5.31 ఎకానమీ రేటుతో 101 పరుగులు సమర్పించుకున్నాడు. అటు బ్యాటింగ్‌లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయాడు. ఒకే ఒక వికెట్టు పడగొట్టాడు. తను టెస్ట్ మ్యాచ్ లకు సరిపోడని సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు. వన్డే సిరీస్‌లో ముఖేష్ కుమార్ బ్రహ్మాండంగా బౌలింగ్ చేశాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న తనని కాదని ప్రసిద్ధ్ ని ఆడించడం ఘోర తప్పిదమని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. అదే ముఖేష్ ఉండి ఉంటే, యార్కర్లు వేయడంలో మంచి దిట్ట అని చెబుతున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి రెండో టెస్ట్‌లోనైనా ముఖేష్ కుమార్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. టెస్ట్ జట్టు సెలక్షన్ విషయంలో సెలక్టర్లు చాలా ఉదాసీనత ప్రదర్శించారని చెబుతున్నారు. ఆ ఐదుగురు బౌలర్లు అనే కాన్సెప్ట్ ఇప్పుడు కొంప ముంచుతోందని, ఆల్ రౌండర్ లేని లోటు స్పష్టంగా తెలుస్తోందని అంటున్నారు. శార్దూల్ ఠాకూర్ ని ఆల్ రౌండర్ గా చెప్పలేని దుస్థితిలో ఉన్నారని అంటున్నారు. సౌతాఫ్రికా గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవాలనే కోరిక మళ్లీ తీరనేలేదు. ఎందుకంటే ఒకవేళ రెండో టెస్ట్ లో టీమ్ ఇండియా గెలిస్తే సిరీస్ సమం అవుతుంది. ఓడితే సిరీస్ పోతుంది. ఎప్పటిలా ఫ్లయిట్ ఎక్కి ఇండియాకి వచ్చేస్తారు. అయితే టీమిండియా ఓటమికి బ్యాటింగ్ వైఫల్యం ప్రధాన కారణంగా చెబుతున్నారు. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ ని కూడా ఆడిపోసుకుంటున్నారు. మహమ్మద్ షమీ లేని లోటు స్పష్టంగా కనిపించింది. ఫైనల్ గా సమతుల్యత ఉన్న జట్టుగా టీమ్ ఇండియాను తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు.

ఒకటి నుంచి ఐదో స్థానానికి పడిపోయిన భారత్

దక్షిణాఫ్రికాపై తొలి టెస్ట్ లో ఓటమితో టీమ్ ఇండియా స్థానం మారిపోయింది. డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానం నుంచి ఐదో స్థానానికి పడిపోయింది. అది కూడా వెళ్లడం, వెళ్లడం పాక్ ని కూడా దాటి కిందకు పడిపోయింది. పాక్ 61.11 విన్నింగ్ పర్సంటేజీతో రెండో స్థానంలో నిలిచింది. భారత్ కంటే బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు కూడా ముందున్నాయి. ఒక్క టెస్ట్ మ్యాచ్ లో ఓడిపోయినంత మాత్రాన ఇంత దిగువకి పోతామా? అని అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. తొలి టెస్టులో దక్షిణాఫ్రికాపై ఇన్నింగ్స్ 32 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైంది. ప్రస్తుతం టీమిండియా విజయాల శాతం 44.44గానే ఉంది. ఇప్పుడు నెంబర్ వన్ ర్యాంక్ కి సౌతాఫ్రికా చేరుకుంది. డబ్ల్యూటీసీ టెస్ట్ ఛాంపియన్ షిప్ ప్రవేశపెట్టిన తర్వాత టీమ్ ఇండియా రెండు సార్లు ఫైనల్ చేరింది. ఫైనల్ ఫోబియాతో రెండుసార్లు టైటిల్ చేజార్చుకుంది. తొలి ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. ఈ ఏడాది జరిగిన ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడి ట్రోఫీ చేజార్చుకుంది. ఫైనల్ మ్యాచ్ ఫోబియా నుంచి భారత జట్టు ఎప్పుడు బయటపడుతుందో తెలీదు. టెస్ట్ మ్యాచ్ ర్యాంకింగుల్లో సౌతాఫ్రికా నెంబర్ వన్ స్థానంలో ఉంది. తర్వాత రెండో స్థానంలో పాకిస్తాన్ (61.11), మూడో స్థానంలో న్యూజిలాండ్ (50.00) ఉన్నాయి. నాలుగో స్థానంలో బంగ్లాదేశ్ (50.00), ఐదో స్థానంలో భారత్ (44.44), ఆరో స్థానంలో ఆస్ట్రేలియా (41.67), ఏడో స్థానంలో వెస్టిండీస్ (16.67), ఎనిమిదో స్థానంలో ఇంగ్లండ్ (15.00), తొమ్మిదో స్థానంలో శ్రీలంక (0) ఉన్నాయి.

బ్యాటింగ్ వైఫల్యమే మా కొంప ముంచింది

సౌతాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ విషయంపై కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. బ్యాటింగ్ వైఫల్యమే మా కొంప ముంచిందని అన్నాడు. తొలి ఇన్నింగ్స్ లో కేఎల్ రాహుల్ అద్భుతమైన సెంచరీ చేసి, టీమిండియా గౌరవ ప్రదమైన స్కోరు సాధించేలా చేశాడని అన్నాడు. అలాగే రెండో ఇన్నింగ్స్ లో విరాట్ కొహ్లీ అద్భుతంగా ఆడాడాని అన్నాడు. అయితే మ్యాచ్ లో ఎవరో ఒకరు బాగా ఆడితే సరిపోదని అన్నాడు. ఇది సమష్టి కృషి అని అన్నాడు. అందరూ కలిసి రాణిస్తేనే విజయం సాధ్యమని అన్నాడు. రెండో ఇన్నింగ్స్ లో బ్యాటర్లు తమ స్థాయికి తగిన ప్రదర్శన చేయలేకపోయారని అన్నాడు. అలాగే సౌతాఫ్రికా బౌలర్లు రాణించిన పిచ్ పై మన బౌలర్లు తేలిపోవడం మ్యాచ్ ని మలుపు తిప్పిందని అన్నాడు. పిచ్‌కు తగినట్లు వారు బౌలింగ్ చేసినట్టు మన బౌలర్లు చేయలేకపోయారని చెప్పాడు. అయితే కుర్రాళ్లతో నిండిన టీమ్ ఇండియాలో వాళ్లకు సౌతాఫ్రికాలో ఆడిన అనుభవం ఉందని అన్నాడు. అందువల్ల ఇక్కడ వాతావరణానికి వారు త్వరగానే అలవాటు పడ్డారని తెలిపాడు. కాకపోతే ఈ పరాజయంపై ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరమైతే ఉందని అన్నాడు. ఈ ఓటమిని జీర్ణించుకోవడం అంత తేలిక కాదని, రెండో టెస్టుకు సంసిద్ధులం అవుతామని తెలిపాడు. అయితే బౌలర్లను విమర్శిస్తూనే, వారికి సౌతాఫ్రికాలో ఆడిన అనుభవం లేదని అన్నాడు. అందుకనే ప్రభావం చూపలేకపోయారని వెనకేసుకు వచ్చాడు. కానీ బ్యాటర్లు మాత్రం సెకండ్ ఇన్నింగ్స్ లో ఇంత దారుణంగా అవుట్ కావడం ఊహించలేదని అన్నాడు. కానీ క్రీడాకారులుగా ఇలాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండి, తర్వాత మ్యాచ్ లో తామేంటో నిరూపించుకోవాలని అన్నాడు. ఈ సెకండ్ ఇన్నింగ్స్ లో 8 మంది టీమిండియా ఆటగాళ్లు సింగిల్ డిజిట్ కే అవుట్ అయిపోవడం ఘోరాతీ ఘోరంగా అభివర్ణిస్తున్నారు. వీరిలో కెప్టెన్ రోహిత్ తో సహా మూడు డకౌట్లు కూడా ఉన్నాయి.

సఫారీకి దాసోహం

ఇన్నింగ్స్ తేడాతో భారత్ పరాజయం.. తొలి టెస్టులో దక్షిణాఫ్రికా గెలుపు

మూడు రోజుల్లోనే ముగిసిన ముచ్చట

32 ఏండ్ల నిరీక్షణకు తెరదించే జట్టు అనుకుంటే.. మూడు రోజుల్లోనే చేతులెత్తేసింది. వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో ఆఖరు వరకైనా పోరాటం చేయకుండానే సఫారీకి సరెండర్ అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల లోటుతో రెండోసారి బ్యాటింగ్‌కు వచ్చిన రోహిత్‌సేన.. ఆ లోటూ భర్తీ చేయలేకపోయింది. 34.1 ఓవర్లలో 131 పరుగులకే కుప్పకూలింది. ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో సెంచూరియన్ టెస్టులో దారుణ పరాజయం చవిచూసింది. రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో టెస్టు కేప్‌టౌన్‌లో జనవరి 3 నుంచి ఆరంభం కానుంది.

సెంచూరియన్‌లో టీమ్ ఇండియా చేతులెత్తేసింది. పేస్ పిచ్‌పై నాణ్యమైన సఫారీ సీమర్లను ఎదుర్కొవటంలో దారుణంగా విఫలమైంది. వరుసగా రెండు ఇన్నింగ్స్‌ల్లో భారత బ్యాటర్లు వైఫల్యం చెందారు. సఫారీ పేసర్లు అంచనాల మేరకు చెలరేగటంతో తొలి టెస్టులో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా 34.1 ఓవర్లలోనే కుప్పకూలింది. 131 పరుగులకే ఆలౌటైన రోహిత్ సేన.. తొలి ఇన్నింగ్స్ లోటును సైతం అధిగమించలేదు. దక్షిణాఫ్రికా మరోసారి బ్యాట్ పట్టే అవసరం లేకుండానే పేసర్లు అపూర్వ విజయాన్ని అందించారు. విరాట్ కోహ్లి (76, 82 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీతో మెరిసినా.. సహచర బ్యాటర్లు ఎవరూ సహకారం అందించలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ (0), యశస్వి జైస్వాల్ (5), శ్రేయస్ అయ్యర్ (6), కెఎల్ రాహుల్ (4), అశ్విన్ (0)లు విఫలమయ్యారు. సఫారీ అరంగ్రేట పేసర్ బర్గర్ (4/33) నాలుగు వికెట్లతో చెలరేగాడు. తొలి ఇన్నింగ్స్ శతక హీరో డీన్ ఎల్గర్ (185, 287 బంతుల్లో 28 ఫోర్లు) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.

జాన్సెన్ మెరుపగా..: ఓవర్‌నైట్ స్కోరు 256/5తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన సఫారీలు.. భారీ స్కోరు సాధించారు. డీన్ ఎల్గర్ (185) భారీ శతకంతో మెరుపగా.. టెయిలెండర్లు భారత్‌కు అసలైన పంచ్ ఇచ్చారు. వికెట్ కీపర్ బ్యాటర్ డెవిడ్ (56, 87 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో కదం తొక్కాడు. బ్యాటింగ్ లైనప్ పెవిలియన్‌కు చేరినా.. టెయిలెండర్ మార్కో జాన్సెన్ (84 నాటౌట్, 147 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధ సెంచరీతో అదరగొట్టాడు. దీంతో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 408 పరుగులు చేసింది. భారత బౌలర్లలో జశ్‌ప్రీత్ బుమ్రా (4/69) నాలుగు వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ సిరాజ్ (2/91) రాణించాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 245 పరుగులు చేయగా.. సఫారీలు 163 పరుగుల భారీ ఆధిక్యం సాధించారు.

పేకమేడలా.. : రెండో ఇన్నింగ్స్‌లో భారత్ దారుణ వైఫల్యం చెందింది. కెప్టెన్ రోహిత్ (0), ఓపెనర్ యశస్వి (5)తో మొదలైన పతనం నిరాకంఠంగా సాగింది. టాప్ ఆర్డర్‌లో శుభ్‌మన్ గిల్ (26), విరాట్ కోహ్లి (76) మినహా అందరూ తేలిపోయారు. శ్రేయస్ అయ్యర్ (4) సైతం పెవిలియన్‌కు చేరటంతో భారత్ 72/4తో కష్టాల్లో కూరుకుంది. కానీ కోహ్లికి తొలి ఇన్నింగ్స్ సెంచరీ స్టార్ రాహుల్ (4) తోడవటంతో భారత శిబిరంలో ఆశలు రేగాయి. రాహుల్ నిష్క్రమణ తర్వాత భారత పతనం వేగవంతమైంది. బర్గర్, జాన్సెన్, రబాడ దెబ్బకు భారత విలవిల్లాడింది. అశ్విన్ (0), ఠాకూర్ (2), బుమ్రా (0), సిరాజ్ (4)లు నిరాశపరిచారు. దీంతో మూడు రోజుల్లోనే భారత టెస్టు పోరాటానికి తెరపడింది.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066